


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 3 సంచిక: 361, పేజీలు - 08
గురువారం, ఏప్రిల్ 18, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## కీలక అంశాలపై కేసీఆర్ మౌనం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ రెండు మూడు రోజులలో టీవీలలో కూర్చుని మొత్తం చెబుతానని కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ అంశాలపై మీడియాతో చెప్పారు. కానీ ప్రకటనలు చేసి రోజులుగా గడిచిపోతున్నాయి. టీవీలు రెడీ అయ్యాయి కానీ ఆయన నుంచి మాత్రం ఎలాంటి స్పందన రావడం లేదు. చివరికి కుమార్తె అరెస్టు గరించి కూడా ఒక్క మాట మాట్లాడటం లేదు. కవితను ఈడీ జైలుకు పంపి నెల రోజుల అయింది. ఈ లోపు సీబీఐ కూడా అరెస్టు చూపించింది. అయినా ఎన్నికల బహిరంగసభల్లో కేసీఆర్ రేవంత్ రెడ్డిని వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటున్నారు. రాజకీయ వ్యాఖ్యలే చేస్తున్న ఆయన బీజేపీలో చేరబోతున్నారని జోస్యం చెబుతున్నారు. కానీ కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, కవిత అరెస్టుపై మాత్రం మాట్లాడటం లేదు.

### కాళేశ్వరం గురించి మొత్తం చెబుతానన్న కేసీఆర్ - ఇప్పుడు సభల్లోనూ సైలెంట్

కాళేశ్వరం ప్రాజెక్టు గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీవీలలో కూర్చుని తానే అసలు విషయాలు చెబుతానని కేసీఆర్ నల్లగొండలో ప్రకటించారు. ఇది ప్రకటించి దాదాపుగా నెల కావొస్తుంది. కానీ మర్చిపోయారు. ఫోన్ ట్యాపింగ్ గురించి కూడా తాను రెండు రోజుల్లో చెబుతానన్నారు. కానీ మర్చిపోయారు. అటు కాళేశ్వరం గురించి కానీ ఇటు ఫోన్ ట్యాపింగ్ గురించి కానీ ఆయన మాట్లాడతారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. కేసీఆర్ మాట్లాడితే మొదటి అక్షరం నుంచి చివరి అక్షరం వరకూ చూపించడానికి టీవీలు రెడీ అయిపోయాయి. వీటిపైనే కాదు, కేసీఆర్ ఇంకా అనేక కీలక విషయాలపై స్పందించడం లేదు. కూతురు కవిత అరెస్టుపై ఇంతవరకు స్పందించలేదు. కవిత అరెస్టయి సోమవారానికి నెలరోజులైంది. అరెస్టయిన దగ్గర నుండి కవిత ఢిల్లీలోని తీహార్ జైలులోనే ఉన్నారు. తన కూతురు అరెస్టు అక్రమమని కాని సక్రమమని

6లో




## అమేథి నుంచి పోటీపై రాహుల్ క్లారిటీ



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** అమేథి నుంచి పోటీ చేసే అంశంపై ఏఐసీసీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. 2004 నుంచి 2019 వరకు ఆయన అమేథి నుంచి పోటీ చేసి మూడుసార్లు గెలిచారు. కానీ 2019లో మాత్రం బీజేపీకి చెందిన స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. 2019లో ఆయన అమేథితో పాటు కేరళలోని వయనాడ్ నుంచి కూడా పోటీ చేశారు. అమేథి నుంచి ఓడిపోయిన రాహుల్ గాంధీ వయనాడ్‌లో గెలిచారు. ఆయన ఇప్పటికే వయనాడ్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో ఆయనను మీడియా ప్రశ్నించింది. అమేథి నుంచి రాహుల్ గాంధీ పోటీ పడుతున్నారా? అని ప్రశ్నించింది. 'వెరీ గుడ్, మంచి ప్రశ్న, ఇది బీజేపీ వేసిన ప్రశ్న. మా పార్టీకి చెందిన సెంట్రల్ ఎలక్షన్ కమిటీ, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఆదేశాలకు అనుగుణంగా నేను వ్యవహరిస్తాను. ఆ నిర్ణయాలు సీఈసీలో తీసుకుంటారు' అని రాహుల్ గాంధీ తెలిపారు. రాహుల్ గాంధీ ఇంకా మాట్లాడుతూ పదిహేను ఇరవై రోజుల క్రితం వరకు బీజేపీ 180 సీట్లు గెలుస్తుందని తాను భావించానని కానీ ఇప్పుడు చూస్తుంటే 150 రావొచ్చునని మాత్రమే భావిస్తున్నానన్నారు. తమకు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి నివేదికలు వస్తున్నాయన్నారు. ఎలక్టోరల్ బాండ్లు అతిపెద్ద దోపిడీ పథకమని విమర్శించారు.

## మాకు ఏమిచ్చారని మీకు ఓటేయాలి

### - రేవంత్ రెడ్డి ఫైర్




**వాయనాడ్ (ప్రశ్న న్యూస్)** లోక్‌సభ ఎన్నికల పర్వం మొదలు కాబోతోంది. ఏడు దశల్లో ముగిసే ఎన్నికలు ఇవి. తొలి విడత పోలింగ్ 19వ తేదీన షెడ్యూల్ అయింది. మొత్తం 21 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో 102 స్థానాలకు పోలింగ్ నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది కేంద్ర ఎన్నికల సంఘం. జూన్ 1వ తేదీ నాటితో ఏడు దశల పోలింగ్ ముగుస్తుంది. 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. ఈ ఎన్నికల నేపథ్యంలో ప్రచార వేడి పతాక స్థాయికి చేరుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ- ఎన్డీఏ, ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. గెలిచి తీరాలనే పట్టుదలను ప్రదర్శిస్తోన్నాయి. దీనికోసం అవసరమైన వ్యూహాలను రూపొందించుకున్నాయి. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి వరుసగా రెండోసారి ఎన్నికల బరిలో నిలిచారు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధినేత రాహుల్ గాంధీ. 2019 నాటి ఎన్నికల్లో ఆయన ఇక్కడి నుంచే విజయం సాధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కూడా ఆయన

6లో

## నీకు చేతకాకపోతే రాజనీమా చెయ్

### - నీ సభలకు నేను కరెంట్ ఇస్తా




**మచిలీపట్నం (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత చంద్రబాబు మచిలీపట్నం వారాహి విజయభేరి సభలో ప్రసంగించారు. కృష్ణా జిల్లా సాహిత్య, సాంస్కృతిక రంగాలకు వేదిక అని అభివర్ణించారు. తాము ప్రజల కోసమే కూటమి కట్టామని అన్నారు. తమ కలయిక స్వార్థం కోసం కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు కూడా తమకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. గతంలో మంత్రులుగా పనిచేసిన ఇద్దరు నానీలు ఈ జిల్లాకు చెందినవారేనని వ్యాఖ్యానించారు. ఒకడు బూతుల నాని, మరొకడు నీతుల నాని అని ఎద్దేవా చేశారు. ఇక్కడ

6లో

## జగన్ సారా వ్యాపారి అయ్యారు

### - మద్యనిషేధం ఎక్కడుందన్న పవన్ కల్యాణ్



- పెడనలో ప్రజాగళం సభ
- హాజరైన చంద్రబాబు, పవన్ కల్యాణ్
- నీ ఎమ్మెల్యేలను ఎందుకు బదిలీ చేశావు జగన్ అంటూ పవన్ ఫైర్
- నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దు అంటూ వ్యాఖ్యలు

పెడన (ప్రశ్న న్యూస్) భీమవరం నియోజకవర్గం నుంచి తాను పిఠాపురానికి వచ్చి పోటీ చేస్తుండడంపై సీఎం జగన్ బాధపడుతున్నారని పవన్ కల్యాణ్ ఎద్దేవా చేశారు. మరి అంత మంది వైసీపీ అభ్యర్థులను ఎందుకు మార్చారో జగన్ చెప్పాలని ప్రశ్నించారు. జగన్‌లో రోజు రోజుకు ఫ్రస్టేషన్ పెరుగుతోందని అందుకే భీమవరంలో తనపై విమర్శలు చేశారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి కూటమి నాయకులను తిట్టే కొద్దీ ఇంకా బలంగా తయారవుతామని అంతే తప్ప బలహీన పడబోమని పవన్ కల్యాణ్ అన్నారు. కూటమిలోని పార్టీల మధ్య కొట్లాటలు పెట్టడం కోసం జగన్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించబోవని పవన్

6లో

## సాగునీరు కాదు కనీసం తాగునీళ్లయినా ఇవ్వండి

### - ప్రభుత్వానికి హరీష్ రావు విజ్ఞప్తి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో తాగునీరు సమస్యగా మారిందని బీఆర్ఎస్ పార్టీ ఆరోపిస్తోంది. తాగునీటి కోసం పలు ప్రాంతాల్లో ప్రజలు అల్లాడిపోతున్నారని, దీంతో కిలోమీటర్ల దూరంలో ఉన్న వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో తాగునీటి సమస్యపై మాజీ మంత్రి హరీష్ రావు ఎమోషనల్ ట్వీట్ చేశారు. ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని తన ట్వీట్‌కు హరీష్ రావు జత చేశారు. గుక్కెడు మంచి నీళ్ల కోసం ప్రజలు రొడ్లెక్కుతున్నారని పేర్కొన్నారు. ఖాళీ బిందెలతో ధర్నాలు చేస్తున్నారని, ట్యాంకర్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. గత కాంగ్రెస్ పాలనలోని నీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని ఆరోపించారు. పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వంలో ఇలాంటి దుస్థితి, దృశాలు ఎప్పుడూ కనిపించలేదన్నారు. మారుమూల తండాల్లోనూ మిషన్ భగీరథ జలధార సమృద్ధిగా వచ్చేదని, పంటలకు సాగునీళ్లు ఎలాగూ ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ప్రజలకు గొంతు తడుపుకోడానికి మంచినీళ్ళయినా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

### తాగునీటికి ఇబ్బంది లేదన్న ప్రభుత్వం

రాష్ట్రంలోని ప్రధాన మూడు జలాశయాలైన శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి, నాగార్జున సాగర్‌లలో గతేడాది తరహాలోనే ఈ ఏడాదీ సరిపడా నీటి లభ్యత ఉన్నందున ప్రస్తుత వేసవిలో తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేవని రాష్ట్ర ప్రభుత్వం ఇంతకు ముందే ప్రకటించింది. రాష్ట్రంలో తాగునీటి సమస్య తలెత్తకుండా 'వేసవి కార్యాచరణ ప్రణాళిక'ను రూపొందించి జిల్లాలకు తగు నిధులను కూడా విడుదల చేసినట్లు తెలిపింది. తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని ఇప్పటికే బోరు బావుల ఫ్లషింగ్, పైపుల మరమ్మతులు పూర్తి చేయడం జరిగిందని ఇటీవల ప్రభుత్వం తెలిపింది. నిరంతర నీటి సరఫరా కొనసాగింపునకు ప్రత్యేక

6లో

## అయోధ్యలో అద్భుతఘట్టం

### - బాలరాముడికి సూర్యతిలకం



**అయోధ్య (ప్రశ్న న్యూస్)** అయోధ్యలో మరో మహా ఘట్టం పూర్తి అయింది. శ్రీరామనవమి సందర్భంగా గర్భగుడిలో ఉన్న అయోధ్య రాముడి నుదుటిపై సూర్య తిలకం కనువిందు చేసింది. సరిగ్గా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3-3.5 నిమిషాల పాటు ఇలా బాలరాముడికి సూర్య తిలకంలా సూర్యుడి కిరణాలు ప్రసరించాయి. రాముడి విగ్రహం నుదుటిపై

6లో

## అభ్యర్థులకు అలర్ట్

### - ఈ జాగ్రత్తలు తీసుకోవాలన్న ఈసీ





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశ వ్యాప్తంగా ఇదివరకే మూడు దశల ఎన్నికలకు నోటిఫికేషన్ కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. నాలుగో విడత ఎన్నికల నోటిఫికేషన్ ను నేడు విడుదల చేయనుంది ఈసీ. ఏపీ, తెలంగాణతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో మొత్తంగా 96 లోక్‌సభ నియోజకవర్గాల్లో మే 13న నాలుగో దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 18న

6లో

## బీఆర్ఎస్ పునాదులు లేకుండా చేస్తాం

### - కేసీఆర్‌కు కోమటిరెడ్డి హెచ్చరిక

6లో



## నేత్రపర్వంగా భద్రాద్రి రామయ్య కల్యాణం

- పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎస్
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- శ్రీరామ నామస్మరణతో మార్మోగిన భద్రాచలం వీధులు



**భద్రాచలం (ప్రశ్న న్యూస్)** దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలంలో శ్రీ సీతారాముల కల్యాణం కన్నుల విందుగా జరిగింది. ఆకాశమంత పందిరి భూదేవంత అరుగుపై, మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు భద్రాద్రి సీతారాముల కల్యాణం జరిగింది. మిథిలా స్టేడియంలో జరిగిన రామయ్య పెళ్లిని తిలకించడానికి వేలాదిగా భక్తుల తరలివచ్చారు. మిథిలా ఉదయం 10:30 గంటలకే కల్యాణ ఘట్టం ప్రారంభం కాగా శ్రీరామ నామస్మరణతో భద్రాచలం వీధులు మార్మోగుతున్నాయి. కల్యాణాన్ని తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎస్ శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల

6లో

## నెలవల విజయ్ శ్రీని, మాజీమంత్రి పరసారత్నం కలిసిన తేదేపా సీనియర్ నాయకులు వల్లూరు మురళీధర్ రావు



**ఓజిలి( ప్రశ్న న్యూస్)** టిడిపి జనసేన బిజెపి సులూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే ఉమ్మడి అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ ని, మాజీ మంత్రి పరసావెంకటరత్నం ను ఓజిలి మండలం లోని కొండవల్లిపాడు లో తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో వారిని మర్యాదపూర్వకంగా ఓజిలి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వల్లూరు మురళీధర్ రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంత రం ఇంటింట ప్రచార కార్యక్రమంలో వారితో కలిసి పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు మానుకోండి

## ఎం ఆర్ శ్రీనివాసరావు

- ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే కేసులు పెడతాం
- ఓటమి భయంతోనే రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు
- తెలంగాణలో బిజెపి ఒక సీటు కూడా గెలవదు
- కాంగ్రెస్ ఎదుగుదలను చూసి తట్టుకోలేకపోతున్నా బిజెపి, బీఆర్ఎస్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** చేవెళ్ల పార్లమెంట్ టికెట్ను 100 కోట్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమ్ముకున్నాడని, అందుకే చేవెళ్ల పార్లమెంట్ టికెట్ రంజిత్ రెడ్డి కు ఇచ్చారని, అందుగ్గాను మల్కాజ్గిరి పార్లమెంట్ టికెట్ను పట్నం సునీత మహేందర్ రెడ్డి కి ఇచ్చినందుకు 50 కోట్ల రూపాయలు ఇచ్చారని బిజెపి నాయకులు గడ్డం సాయికిరణ్ ఆరోపణలను టి పి సి స కార్యదర్శి ఎం.ఆర్ శ్రీనివాసరావు ఖండించారు. ఈ సందర్భంగా ఎం ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఆరోపణను నిరూపించకపోతే గడ్డం సాయికిరణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నోటికి ఏది వస్తే అది మాట్లాడడం సరికాదని, నిరూపించలేక పోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదని మీరు అంటున్నారు కదా, అందుకే ప్రజలు బ్రహ్మరథం పట్టి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, హుజురాబాద్ లో ఓటమి చెందిన తర్వాత ఈటల రాజేందర్ ఏమి చేయాలో తోచక ఇప్పుడు మల్కాజ్గిరి నుంచి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్నారని అదే హుజురాబాద్లో గెలిస్తే మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేసేవాడా అని ఎం ఆర్ శ్రీనివాస్ ప్రశ్నించారు. ఓటమెరుగననీ గర్వపడ్డ ఈటెల రాజేందర్ ను హుజురాబాద్ ప్రజలు ఓడ గొట్టి ఇంటికి పంపిస్తే ఉండలేక మల్కాజ్గిరి పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్నారని, లేనిపోని ఆరోపణలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేస్తే ఊరికనే ప్రసక్తే లేదని, నోటి కాడ మైకు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చూస్తూ ఎవరు ఊరుకోరని చట్టపరమైన చర్యలు తీసుకోక తప్పదని ఈ సందర్భంగా ఎం ఆర్ శ్రీనివాస్ హెచ్చరించారు. బిజెపి పార్టీ బీసీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో బిజెపిలోకి ఎంతమంది నాయకులు తీసుకొచ్చారని ఈ సందర్భంగా ప్రశ్నించారు. తన వెంబడి వచ్చిన నాయకులకు ఎంతమందికి పార్టీ టికెట్ ఇప్పిచ్చారని ప్రశ్నించారు. వచ్చిన వారు ఎవరు ఉండలేక వివిధ పార్టీలోకి వెళ్లిన నాయకులు ఈటెల రాజేందర్ తన స్వార్థాన్ని చూసుకొని తాను ఒక్కడే ఉండాలని బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకు వస్తారన్న బిజెపి పార్టీ నాయకుల ఆశలను గంగలో కలిపారని, ఈటెల రాజేందర్ ఓడిపోవడమే కాక పార్టీని కూడా నిండా ముంచారని, ఈ సందర్భంగా ఎంఆర్ శ్రీనివాస్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేస్తే ఊరుకునే సమస్య లేదని మాకు కూడా మాట్లాడే దమ్ము ధైర్యం ఉన్నదని ఈ సందర్భంగా ఎం ఆర్ శ్రీనివాస్ అన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో

# రాగిడి లక్ష్మారెడ్డికి ఎదురులేదా.?

- కారు స్పీడ్ ఆపలేకపోతున్న హస్తం, కమలం.
- గ్రేటర్ లో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదా - ప్రజలతో సత్సంబంధాలు ఉన్న రాగిడి లక్ష్మారెడ్డి విజయం తధ్యమా?



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి నీ పార్టీ అధినేత చంద్రశేఖర రావు ప్రకటించాక మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఏడు మంది ఎమ్మెల్యేలను కలిసి తనకు మద్దతు ప్రకటించాలని, బిఆర్ఎస్ గెలుపుకు అందరూ సహకరించాలని కార్యకర్తలతో నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి ఎక్కడ కూడా తాను అలసిపోకుండా ప్రజలతో సత్సంబంధాలు పెంచుకొని, బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, తాను కూడా మధురా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రజలకు సేవ చేసిన విషయాలను తెలుపుతూ, స్థానికుడను మీ మధ్య ఉండేవాడిని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్న రాగిడి లక్ష్మారెడ్డికి తిరుగు లేదని, కమలం, హస్తం, రెండు పార్టీల అభ్యర్థులు కూడా తనకు పోటీలేరని, ఇద్దరు కారని ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుండే నాయకుడిగా ప్రజలు నన్ను ఆశీర్వదించి పార్లమెంటుకు పంపించాలని, ఏడు నియోజకవర్గాల్లో ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్న రాగిడి లక్ష్మారెడ్డి. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్న రాగిడి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం లో ఏడు అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం, గ్రేటర్ లో బిఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా ఎమ్మెల్యేలు గెలవడం, ఉప్పల్ నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల్లో బండారి లక్ష్మారెడ్డి ని 49 వేల పై చిలుకు ఓట్లతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు కు రాగిడి లక్ష్మారెడ్డి కి సుపరిచితుడు కావడం, ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు, చేపట్టడం స్థానికుడిగా ఉండడం, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి విజయం తధ్యమని నియోజకవర్గ ప్రజలు ముచ్చటించుకుంటున్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రచారంలో ఎక్కడ కనిపియకపోవడం ఇద్దరు స్థానికులు కాకపోవడం, బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభ్యర్థులకు సహకరించకపోవడం, కాంగ్రెస్ పార్టీలో బిజెపి పార్టీలో ఎవరికి వారు యమునా తిరంగా ఉండడం, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి కలిసొచ్చిందని ముచ్చటించుకుంటున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకొని సమస్యలు తీర్చడంలో రాగిడి లక్ష్మారెడ్డి ఎప్పుడు ముందుంటాడని, కాంగ్రెస్ పార్టీని విడి బిఆర్ఎస్ పార్టీలో చేరినప్పుడు, పార్టీ అధినేత చంద్రశేఖర రావు రాగిడి లక్ష్మారెడ్డి ని ప్రోత్సహించి, తగిన న్యాయం చేస్తానని చెప్పడం, దానికి తగ్గట్టుగా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించడం, రాగిడి లక్ష్మారెడ్డి కి కాంగ్రెస్ పార్టీలో, కార్యకర్తలు నాయకులు, పరిచయాలు ఉండడం, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఉండడం, రాగిడి లక్ష్మారెడ్డి కి రెండు పార్టీల నాయకులు కార్యకర్తలు పార్లమెంటు ఎన్నికల్లో అతనికి సహకరించడం స్థానికుడిగా ఉండడం, రాగిడి లక్ష్మారెడ్డికి కలిసి వచ్చే విషయమని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని విశ్లేషకులు చర్చించుకోవడం చూస్తుంటే రాగిడి లక్ష్మారెడ్డికి విజయం నల్లేరు పై నడికేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అంగరంగ వైభవంగా

# శ్రీ సీతా రాముల కళ్యాణం



**జగిత్యాల** జగిత్యాల జిల్లా లోని బుగ్గారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం శ్రీ సీతా రాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. 42 మంది హనుమాన్ దీక్షా పరుల ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు కల్పించి కళ్యాణ ఏర్పాట్లు ఘనంగా చేశారు. స్వామి వారి ప్రసాదంగా భక్తులకు అన్నదానం కూడా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రోచ్చారణలతో పలు ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతా రాముల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం జరిపారు. పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, హనుమాన్ దీక్షా పరులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బుగ్గారం గ్రామానికి చెందిన ఎలగందుల శ్రీకాంత్ - స్వాతి అనే భక్తులు బహుకరించిన "శ్రీసీతా రామ - లక్ష్మణ ఆంజనేయ" ఉత్సవ విగ్రహాలతో కళ్యాణ ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రముఖులు దాతలను అభినందించారు.

# మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి

## ఓజిలి మండలాన్ని అభివృద్ధి చేస్తా

- తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ
- నన్ను ఎమ్మెల్యేగా, ఎంపీగా వెలగపల్లి వరప్రసాద్ రావుని గెలిపించండి
- ఓజిలి మండలాన్ని నెం.1 మారుస్తాం - రాష్ట్రం ప్రగతి బాటలో నడవాలంటే చంద్రబాబు సీఎం కావాలి'
- నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే నెలవల విజయశ్రీని గెలిపించాలి
- మాజీ మంత్రి పరసా వెంకటరత్నం - ప్రతి గడపలోని సమస్యలను తెలుసుకున్న నెలవల విజయశ్రీ.
- అధికారం వచ్చిన ఆరు నెలలకే సమస్యలు పరిష్కారానికి కృషి.
- ప్రతి వీధికి సిమెంట్ రోడ్లు, వీధిలైట్లు, కుళాయిలు ఏర్పాటు చేస్తానని హామీ.
- గజమాలతో, శాలువాలతో, తప్పెట్లతో స్వాగతం పలికిన ప్రజానికం.



**ఓజిలి (ప్రశ్న న్యూస్)** మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు అండగా ఉంటానని ఓజిలి మండలాన్ని నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతామని తేదేపా, జనసేన ,బిజెపి ,సూళ్లూరుపేట ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థినెలవల విజయశ్రీ అన్నారు. తేదేపా జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ కి ఏ



గ్రామానికి వెళ్లినా ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారు. ఏ గ్రామానికి, ఏ ఇంటికి వెళ్లిన ఆమెకు మహిళలు వీర తిలకం దిద్ది, విజయం నీదే తల్లి అంటూ ప్రజలు ,మహిళలు ఆశీర్వదిస్తున్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమౌతుందని మాజీ మంత్రి పరసా వెంకటరత్నం అన్నారు. బుధవారం ఓజిలి మండలం లోని ఉండవల్లిపాడు, ఆచార్ల పార్లపల్లి, చుట్టుగుంట, రుద్రయ్యపాలెం, గ్రామాల్లో మండల అధ్యక్షులు గుజ్జుల పూడి.విజయ్ కుమార్ నాయుడు, అధ్యక్షతన తెదేప నాయకులు బత్తిన వెంకటసుబ్బయ్య శెట్టి, బత్తిన శ్రీనివాసులు శెట్టి, బత్తిన వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థినెలవల విజయశ్రీ, మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరికి నాయకులు ఘన స్వాగతం పలుకుతూ మంగళ వాయిద్యాలతో కర్పూర హారతులతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ టీడీపీ చేపట్టబోయే అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. సూపర్‌సిక్స్ మేనిఫెస్టోలోని పథకాలను మహిళలకు వివరించారు. టీడీపీ ప్రభుత్వంలోనే మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసా వెంకటరత్నం మాట్లాడుతూ అవినీతి, అక్రమ పాలనతో నిండిపోయిన వైసిపి ప్రభుత్వాన్ని తరిమి కొట్టడానికి ప్రజలు అంతా సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డిని ఎప్పుడు గద్దె దించి రాష్ట్రాన్ని బాగుచేసుకుందామా అని ప్రజలు చూస్తున్నారని అన్నారు. రాబోయే టీడీపీ జనసేన బీజేపీఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అవ్వడం ఖాయమని,రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. రాష్ట్ర ప్రజల టిడిపి జనసేన , బిజెపి కూటమికి అండగా నిలబడాలని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో వైకాపాని తరిమి కొట్టడం ఖాయమని రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెదేప నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషిచేసి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని, ఇటు సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థినెలవల విజయశ్రీ అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబు నాయుడుకి ,లోకేష్ బాబుకు గిఫ్ట్ గా అంద చేద్దామని నాయకులకు పిలుపునిచ్చారు. సూళ్లూరుపేట తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థినెలవల విజయశ్రీ మాట్లాడుతూ అసమర్థ పాలనతో ఆంధ్రప్రదేశ్ ను జగన్ అన్ని రకాలుగా సంక్షోభంలోకి నెట్టారని ,వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయమని తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థినెలవల విజయశ్రీ అన్నారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు మరలా ఎన్నికలకు సిద్ధం అని ప్రజలను మోసగించే వైకాపా వస్తుందని వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపేం దుకు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. అవినీతి పాలనతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి జగన్ నెట్టేశారన్నారు. జగన్ ప్రభుత్వం ఇప్పటికే పతనం అంచున ఉందని, త్వరలోనే జగన్ మోహన్ రెడ్డి కూడా దిగిపోవడం ఖాయమని నెలవల విజయశ్రీ అభిప్రాయపడ్డారు. వైసీపీ ప్రజలను తీవ్రంగా మోసం చేసిందన్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి పేదలకు అరకొరగా సంక్షేమ పథకాలు అందించి పెద్ద ఎత్తున ప్రభుత్వ ధనాన్ని తన సొంత ప్యాలెస్‌కు తరలించారని ఆరోపించారు. సంక్షేమ పథకాల పేరిట పెద్ద ఎత్తున వైసీపీ ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీలకు టీడీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథ కాలను రద్దుచేసి, ఇప్పుడు వారిపై కపటప్రేమ చూపిస్తున్నారని అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో ఓటమి తప్పదని గ్రహించి వైసీపీ అభద్రతాభావం లో ఉందన్నారు. అన్నివర్గాల ప్రజలు వైసీపీ ప్రభుత్వా న్ని సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేయాలని సులూరుపేట నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ నెలవల విజయశ్రీ గా నన్ను గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. సులూరుపేట నియోజక వర్గానికి అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తామని మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తేదేపా నాయకులు చింతల సతీష్ చంద్ర, తిరుపతి పార్లమెంట్ బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య, వల్లూరు మురళీధర్ రావు , మాజీ మండల కన్వీనర్ తేదేపా సీనియర్ నాయకులు యద్దల ధనుంజయ రెడ్డి, పాదర్తి ప్రకాష్ నాయుడు, సునీల్ కుమార్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు కూచివాడ పవిత్ర రెడ్డి,బత్తిన వెంకట సుబ్బయ్య శెట్టి, బత్తిన శ్రీనివాసులు శెట్టి, బత్తిన వేణుగోపాల్ శెట్టి, ఏకోలు మనోహర్, సుధాకర్ రెడ్డి కమలాకర్ రాజేష్ మానమాల వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు, మల్లికార్జున్ రెడ్డి, ఫ్రాంక్లిన్ చందన్ కుమార్, సిద్ధార్థ, ఆ సురేష్ రాజు, నాగయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, అల్లా బక్షు, ఓజిలి వెంకటయ్య, షేక్ .ఖాదరవల్లి భాయ్, పుల్లయ్య, తేదేపా నాయకులు, కార్యకర్తలు ,మహిళలు ,అభిమానులు తదితరులు ,పాల్గొన్నారు.

## సంపాదకీయం

# వ్యక్తిగత స్వేచ్ఛ ఎండమావేనా

రాజకీయాల్లో పార్టీల వ్యూహాలు అనూహ్యంగా మారుతున్నాయి. ప్రత్యర్థులను, విపక్షాలను కట్టడి చేయడానికి అధికార పార్టీలు ఫోన్ ట్యాపింగ్‌ను బ్రహ్మాస్త్రంగా మార్చుకుంటున్నాయి. దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా ఫోన్ ట్యాపింగ్‌కు కూలిపోయిన రాజ్యాలు, రాజ్యాధినేతలున్నారు. ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేదం లేకుండా అధికారంలో ఉన్న పార్టీలన్నీ తన బలాన్ని ప్రజాభిమానంతో పెంచుకోవడం కన్నా ప్రత్యర్థుల కదలికలను, వ్యూహాలను ఫోన్ ట్యాపింగ్‌తో తెలుసుకుని కౌంటర్‌గా వ్యూహాలు అమలు చేయడంతో పాటు ప్రత్యర్థులను లేదా తస్మదీయులపై కేసులు పెట్టడం కూడా సరికొత్త రాజనీతిగా కనిపిస్తున్నది. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలను 'టెలిఫోన్ ట్యాపిం గ్' కుదిపివేస్తున్నది. పదేళ్లుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్‌ను ఎదుర్కోవడానికి కాంగ్రెస్, బిజెపిలు 'టెలిఫోన్ ట్యాపింగ్' ను ప్రధాన ఆయుధంగా మార్చుకోవడంతో లోక్‌సభ ఎన్నికల ముందు ఇదే ప్రధానాంశంగా మారింది. ప్రజల్లో కూడా చర్చనీయాంశమైంది. అగ్ర రాజ్యంగా పేరు పొందిన అమెరికాలో 1974లోనే ఫోన్ ట్యాపింగ్‌లో అప్పటి అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నేరారోపణ రుజువు కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. ఇది వాటర్ గేట్ కుంభకోణంగా ప్రపంచ వ్యాప్తంగా చరిత్రకెక్కింది. దేశంలో కూడా గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటకలలో అధికార పార్టీలు తమ ప్రత్యర్థులపై నిఘాను అనధికారికంగా అమలు చేసి అప్రతిష్ఠపాలయ్యారు.ముఖ్యంగా కర్నాటకలో అప్పటి ముఖ్యమంత్రి రామకృష్ణ హెగ్డే తన ప్రధాన ప్రతర్థి దేవగౌడపై టెలిఫోన్ ట్యాపింగ్ చేసి ఆధారాలతో సహా దొరికిపోయి నైతిక బాధ్యతగా రాజీనామా చేశారు. చరిత్రలో ఇలాంటివి అనేక రాష్ట్రాల్లో, దేశాల్లో జరుగుతున్నా బయటికి వచ్చేవి కొన్ని మాత్రమే. గతంలో ప్రభుత్వాలు, రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌లో ఇరుక్కుపోయిన చేదు అనుభవాలున్నా రాజ్యాధినేతలు టెలిఫోన్ ట్యాపింగ్‌నే ఆయుధంగా మార్చుకోవడం ఆధునిక రాజ్యనీతిగా మారింది. ప్రస్తుతం తెలంగాణలో ప్రకంపనలు సృష్టిస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్ రోజుకో మలుపు తిరుగుతున్నది. సీనియర్ పోలీసు అధికారులు సహా అనేక మంది రాజకీయ నేతలు పేర్లు కూడా బయటికి వస్తున్నాయి. అయితే ఇవి సాక్షాధారాలతో ఎలా రుజువు అవుతాయనేది ఇప్పుడే చెప్పలేకున్నా అసలు టెలిగ్రాఫిక్ చట్టం ప్రకారం టెలిఫోన్‌ను ట్యాప్ చేయడం నేరం. దీనికి తగిన శిక్షలున్నాయి. రాజకీయ నేతలెవరికీ ఈ చట్టం ప్రకారం శిక్షలు పడలేదు. ఇండియన్ టెలిగ్రాఫిక్ యాక్ట్ సెక్షన్ 5(2) ప్రకారం ఇతరుల ల్యాండ్ లేదా మొబైల్ ఫోన్ సంభాషణలు వినడం నేరం. ఇది వ్యక్తిగత స్వేచ్ఛకు పూర్తిగా భంగకరం. దేశ రక్షణ, సమగ్రత, సార్వభౌమాధికారానికి ప్రమాదం ఏర్పడిన అరుదైన సందర్భాలలోనే ట్యాపింగ్‌ను అనుమతిస్తారు. అది కూడా కేంద్ర, రాష్ట్ర హోం సెక్రటరీలు అనుమతించాలి. ట్యాపింగ్‌కు అనుమతి అవసరమనుకుంటే హోం సెక్రటరీలు తొలుత 2 నెలలకే అనుమతిస్తూ ట్యాపింగ్ ఆర్డర్ ఇస్తారు. అది ప్రత్యేక పరిస్థితిలో 6 నెలలకు మించకూడదు. దీనిని నియంత్రించడానికి ప్రత్యేక రివ్యూ కమిటీ కూడా ఉంటుంది. దీనికి తోడు సుప్రీం కోర్టు కూడా పలు సందర్భాల్లో టెలిఫోన్ ట్యాపింగ్ చట్ట అనుమతి దుర్వినియోగం కాకుండా అనేక పరిమితులు కూడా విధించింది.దేశంలో అనేక రాష్ట్రాల్లో ట్యాపింగ్ అనేది అధికార పార్టీ చేతిలో బ్రహ్మాస్త్రంగా మారింది. నేటి ప్రధాని నాటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ రాష్ట్రంలో కూడా టెలిఫోన్ ట్యాపింగ్‌ను దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వచ్చాయి. ఆ రాష్ట్రంలో ఒక మహిళ టెలిఫోన్‌ను ట్యాప్ చేశారని అప్పట్లో రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. ట్యాపింగ్‌లో కూడా ఆధునికత చోటు చేసుకున్నది. టెక్నాలజీ పెరుగుదలతో పాటు సంభాషణలు వినే రికార్డు చేసే అత్యాధునిక సామగ్రి ప్రపంచ విపణిలో సులభంగా దొరుకుతున్నది. ముఖ్యంగా ఇజ్రాయెల్ దేశం పెగాసస్ అనే సాఫ్ట్‌వేర్ ద్వారా టెలిఫోన్ ట్యాపింగ్‌ను విచ్చలవిడిగా వినియోగిస్తున్నదని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతున్నది.

కాని అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో టెలిఫోన్ ట్యాపింగ్‌ను నియంత్రించే ప్రత్యేక చట్టాలు ఎవరూ చేయడం లేదు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో 100,000 కంటే ఎక్కువ ఫోన్ కాల్స్ అక్రమంగా ట్యాప్ చేయబడినట్లు నివేదికలు పేర్కొన్నాయి. ఇందులో ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు, భారతీయ జనతా పార్టీ (బిజెపి), కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు, రియాల్టర్లు, ప్రముఖ నేతల ఫోన్లు ట్యాప్ చేసినట్టు తెలుస్తోంది. అలాగే.. సినీ, వ్యాపార ప్రముఖులను బ్లాక్ మెయిల్ చేసి.. వారి నుంచి భారీ మొత్తంలో డబ్బులు దోచుకున్నట్టు ఆరోపణలున్నాయి. ట్యాపింగ్ ఆరోపణలు ఆధారాలతో సహా రుజువు కాకపోవడంతో ఎవరికీ శిక్షలు పడడం లేదు. ఈ చట్టం అంటే భయం కూడా ఎక్కడా లేదు. అందుకే ఎవరు అధికారంలో ఉన్నా ప్రత్యర్థులపై ట్యాపింగ్ వాడుకోవడం షరా మామూలుగా మారింది. వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను హరించే ఈ పెడ ధోరణులను అరికట్టే విశాల హృదయమున్న పాలకులెవరో చూడాలి.

# శృంగార పప్పులు!

బాదం, జీడిపప్పు, అక్రోట్ల వంటి గింజపప్పులు (నట్స్) చేసే మేలు అంతా ఇంతా కాదు. వీటిని క్రమం తప్పకుండా తినటం వల్ల బరువు అదుపులో ఉండటం దగ్గర్నుంచి ఉత్సాహం, మేధోశక్తి, మూడ్ పుంజుకోవటం వరకూ ఎన్నెన్నో ప్రయోజనాలు కలుగుతున్నట్టు అధ్యయనాలు చెబుతూనే ఉన్నాయి. ఇవి శృంగార జీవితం మెరుగుపడటానికీ తోడ్పడుతున్నట్టు తాజాగా బయటపడింది. రోజుకు 60 గ్రాముల గింజపప్పులు తినేవారిలో శృంగార ఆసక్తి పెరగటంతో పాటు మెరుగైన భావప్రాప్తిని పొందుతుండటం గమనార్హం. తాజా పండ్లు, కూరగాయలు తక్కువగా ఉండే పాశ్చాత్య ఆహార అలవాట్లు గల కొందరిపై పరిశోధకులు ఇటీవల ఒక అధ్యయనం నిర్వహించారు. వీరిలో కొందరికి తమ మామూలు ఆహారం, మరికొందరికి బాదం, అక్రోట్లు, హేజెల్ నట్స్ కూడా తినమని సూచించారు. ఇలా 14 వారాలు చేసిన తర్వాత పరిశీలించగా.. గింజపప్పులు జతచేసినవారిలో శృంగారాసక్తి, భావప్రాప్తి మెరుగుపడినట్టు తేలింది. గింజపప్పుల్లో ప్రొటీన్, పీచు, అత్యవసర విటమిన్లు, ఖనిజాలు దండిగా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యం మెరుగుపడటానికి తోడ్పడేవే. వీటిల్లో ఫాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లూ ఉంటాయి. ఇవి స్తంభనలోపం తగ్గటానికే కాకుండా గుండె రక్తనాళ వ్యవస్థకూ మేలు చేస్తుండొచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారానికి గింజపప్పులనూ జోడించినట్టయితే అంగ స్తంభన, శృంగారాసక్తి మెరుగయ్యే అవకాశమున్నట్టు అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని వివరిస్తున్నారు.




# విషకూరగంప!

- కూరగాయలపై హానికర రసాయన అవశేషాలు
- రాజధానిలో అమ్ముతున్నవాటిపై ఉన్నట్లు గుర్తింపు
- జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ నివేదికలో వెల్లడి
- శుభ్రం చేయకుండా తింటే ఆరోగ్యానికి దెబ్బే







**హైదరాబాద్ :** కూరగాయలు నవనవలాడున్నాయని కొని తెచ్చుకుని, సరిగా శుభ్రం చేయకుండా తిన్నారో? అంతే సంగతులు. అవి మీ ఆరోగ్యాన్ని పీల్చిపిప్పిచేయడం ఖాయం. ఎందుకంటే హైదరాబాద్ నగరంలో అమ్ముతున్న పలు రకాల కూరగాయలపై హానికర, నిషేధిత రసాయన అవశేషాలున్నట్లు 'జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ'(ఎన్ఐపీహెచ్ఎం) ప్రయోగశాలల్లో గుర్తించింది. నగరంతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాల్లోని మార్కెట్లలో విక్రయించే కూరగాయలను ఈ సంస్థ ప్రతినిధులు నెలకోసారి కొని తీసుకెళ్లి ప్రయోగశాల్లో పరీక్షించారు. వాటిలో నిషేధిత రసాయనాల అవశేషాలు మోతాదుకు మించి ఉన్నట్టు గుర్తించారు. గత ఆరు నెలల కాలంలో నెలవారీ నివేదికల్లో గుర్తించిన 'చేదు నిజాలను' తాజాగా సంస్థ వెల్లడించింది. గత నెలలో హైదరాబాద్‌లోని అల్వాల్, మెహిదీపట్నం రైతుబజార్ల నుంచి సేకరించిన 20 నమూనాల బెండకాయలను శాస్త్రవేత్తలు పరీక్షించారు. 15 నమూనాలపై హానికర రసాయనాలున్నట్లు గుర్తించారు. ఎసిటామిప్రిడ్, ఎసిఫేట్, కార్బండిజమ్, బుప్రోజిన్ రసాయనాలు వీటిపై ఉన్నట్టు తేల్చారు. నాలుగు నమూనాలపై చాలా ఎక్కువ మోతాదులో రసాయన అవశేషాలున్నట్టు గుర్తించి అవాక్కయ్యారు. మన మార్కెట్లలో ఎలాంటి కూరగాయలు లభ్యమవుతున్నాయో చెప్పేందుకు ఇది ఓ ఉదాహరణ మాత్రమే. పంటకు తెగులు సోకిన పక్షంలో దాని నియంత్రణకు ఏ మందును, ఎంత మోతాదులో పిచికారీ చేయాలనే అంశంలో నిర్ణీత ప్రమాణాలున్నా వాటిని ఎవరూ పాటించడం లేదు. ఆయా మందుల ప్యాకెట్లపై ఉండే వివరాలను రైతులు చదవడం లేదు. పురుగుమందుల దుకాణాల వ్యాపారులు, తమకు ఎక్కువ కమీషన్ వచ్చే.. అనుమతి లేని అత్యంత విషపూరిత రసాయన మందులను రైతులకు సిఫార్సు చేస్తున్నారు. రైతులూ వాటిని విచ్చలవిడిగా పంటలపై పిచికారీ చేస్తున్నారు. ఆయా ఉత్పత్తులను తిన్న మనుషుల కడుపులోకి నేరుగా ఆయా రసాయనాలు వెళ్తున్నాయి. ఈ కారణంగా కడుపు మంట, కడుపులో పేగులకు పుండ్లు, క్యాన్సర్ వంటి అనేక రోగాల పాలవుతున్నారు. "ఉదాహరణకు అల్వాల్ మార్కెట్‌లో కొన్న బెండకాయల నమూనాలపై 'ఎసిటామిప్రిడ్' అవశేషాలు కిలోపై 0.11 నుంచి 0.14 మిల్లీగ్రాములున్నట్లు గుర్తించాం. ఈ మందు 0.1 మిల్లీగ్రాముకు మించి ఉండరాదని 'భారత ఆహార భద్రత ప్రమాణాల మండలి'(ఎఫ్ఎస్ఎస్ఏఐ) నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. మెహిదీపట్నంలోని బెండకాయలపై బుప్రోజిన్ రసాయనం 0.3 మి.గ్రాములుంది. ఇది ఇక 0.1 మి.గ్రా.కు మించి ఉండరాదు" అని శాస్త్రవేత్తలు 'ఈనాడు'తో పేర్కొన్నారు.

**నిషేధిత మందుల వినియోగం :** బెండ మొక్కకు తెలుగు సోకినా ఎసిఫేట్, కార్బండిజమ్ రసాయన మందులను పిచికారీ చేయడానికి వీలు లేదు. దీనిని చల్లవంని వ్యవసాయ శాస్త్రవేత్తలు సిఫార్సు చేయలేదు. అల్వాల్ కూరగాయల మార్కెట్‌లో కొన్న బెండకాయలపై ఎసిఫేట్ అవశేషాలు మెండుగా ఉన్నాయి. అల్వాల్‌లో కొన్న బెండకాయలపై కిలోకు గరిష్ఠంగా 0.13 మిల్లీగ్రాముల వరకూ ఆ రసాయన మందు ఆనవాళ్లు ఉన్నట్టు ప్రయోగశాలలో గుర్తించారు. లి మెహిదీపట్నంలో కొన్న ఒక నమూనాలోని బెండకాయలపై అనుమతిలేని ఎసిఫేట్, కార్బండిజమ్ రసాయన మందులు రెండూ ఉన్నట్టు వెల్లడైంది. కీరదోస కాయల్లో నిషేధిత, అత్యంత విషపూరితమైన మెటాలక్సిల్, క్లోరిఫైరీఫాస్, కార్బొఫ్యూరాన్ రసాయనాలు ఉపయోగిస్తున్నారు. శంషాబాద్, మెహిదీపట్నం మార్కెట్లలో సేకరించిన నమూనాల్లో వాటి అవశేషాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. కిలో కీరదోసపై గరిష్ఠంగా 7 నుంచి 8 మిల్లీగ్రాముల నిషేధిత రసాయనాలున్నట్టు తేల్చారు.

**తింటే టమా'రా'!** ప్రజలంతా ఎక్కువగా, అన్ని రకాల కూరల్లో వినియోగించే టమాటాలపైనా రసాయనాల అవశేషాలు అధికంగా ఉంటున్నాయి. టమాటా పైరుపై 'బ్యూటాక్లోర్' రసాయన మందును చల్లడం నిషిద్ధం. శంషాబాద్‌లో కొన్న టమాటాలపై కిలోకు 0.6 మి.గ్రా.ల వరకూ ఆ రసాయనం ఉంది. క్యాబేజీ పైరుపై కొన్ని పురుగు మందులు చల్లడానికి వీల్లేదనేది శాస్త్రవేత్తల సిఫార్సు. శంషాబాద్‌లో 20 నమూనాలను పరీక్షిస్తే ఐదింటిపై నిషేధిత 'అలక్లోర్, మెలాథియాన్' అవశేషాలున్నాయి. కిలోకు గరిష్ఠంగా 0.21 మి.గ్రాముల వరకు వాటి ఆనవాళ్లు ఉండటం ప్రమాదకర పరిణామమే.

**ఉప్పు నీటిలో కడగాలి : వ్యవసాయాధికారులు :** పైరుపై పురుగుమందు పిచికారీ చేసిన పక్షంలో 5-7 రోజుల తర్వాతే పంటను కోసి మార్కెట్‌కు తీసుకురావాలి. బెండ, వంగ, సొర, కీరదోస తదితర కూరగాయలపై గాలులు, పురుగుల కారణంగా త్వరగా మచ్చలు ఏర్పడుతున్నాయి. మచ్చలుంటే సరైన ధర లభించదని, ప్రజలు కొనడానికి ముందుకు రారనే ఉద్దేశంతో ఎక్కువమంది రైతులు మందు చల్లిన మరుసటి రోజే కోసి మార్కెట్‌కు తెస్తున్నారు. కూరగాయలపై రసాయన అవశేషాలు ఎక్కువగా ఉండటానికి ఇదీ ఒక కారణం. కూరగాయలు వండేందుకు 15 నిమిషాలు ముందు గోరు వెచ్చని వేడినీటిలో ఉప్పు వేసి నానబెట్టాలి. రుద్ది కడిగిన తరవాతే వండుకోవాలి. శుభ్రం చేయకుండా తింటే ఆరోగ్యానికి హానికరమే.





### కూరగాయలపై ఉన్న రసాయన అవశేషాలు

| మార్కెట్ పేరు | కూరగాయ | రసాయనం | పిచికారీకి అనుమతి ఉందా | ఎంత ఉంది (కిలోకు మి.గ్రా.లలో) |
|---|---|---|---|---|
| శంషాబాద్ | క్యాబేజీ | అలక్లోర్ | లేదు | 0.21 |
| " | టమాటా | బ్యూటాక్లోర్ | లేదు | 0.06 |
| " | టమాటా | ఇండోక్సాకర్బ్ | ఉంది | 0.02 |
| " | కీరదోస | క్లోరిపైరీఫాస్ | లేదు | 0.05 |
| మెహిదీపట్నం | కీరదోస | కార్బోఫ్యూరాన్ | లేదు | 0.08 |
| " | బెండకాయ | కార్బండిజమ్ | లేదు | 0.06 |
| " | " | ఎసిఫేట్ | లేదు | 0.05 |
| అల్వాల్ | " | ఎసిటమిప్రిడ్ | ఉంది | 0.14 |

# మంథని కాంగ్రెస్ పార్టీ లో రాజకీయ నాయకుల అంతర్గత వర్గ పోరు?

**ఎవరి దారి వారిదే అన్నట్టుగా**
**కాంగ్రెస్ నాయకులు**
**అధికార కాంగ్రెస్ పార్టీలో**
**గ్రూప్ రాజకీయాలు**





మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని డివిజన్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు పోటపోటీగా ప్రతిపక్ష నాయకులను విమర్శించడానికి ముఖాముఖిగా పత్రిక సమావేశాలు.తమను ఏ వర్గం పట్టించుకోవట్లేదు అంటూ దళిత వర్గానికి సంబంధించిన కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఏమీ అర్థం కాని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ సామాన్య కార్యకర్తలు.రాజకీయాల్లో ఎప్పటికీ హాట్ టాపిక్ గా ఉండే మంథని నియోజకవర్గం ప్రస్తుతం స్థానిక సమస్యలపై కూడా వార్తల్లో నిలుస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలే ఇందుకు ఉదాహరణ 2రోజుల క్రితం ప్రభుత్వంపై పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్పర్సన్ పుట్ట మధుకర్ పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఇసుక లారీల వల్ల రోడ్లు ధ్వంసమైతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తుందంటూ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుపై విమర్శలు చేసిన విషయం తెలిసింది. దీనికి దీటుగా సమాధానం ఇవ్వాలనుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలసి ఐకమత్యంతో కాకుండా ఎవరికి వారు యమునా తీరం అన్న అన్నట్టుగా గ్రూపులుగా ఏర్పడి పోటాపోటీగా పత్రిక సమావేశాలను నిర్వహించారు. ఒకే రోజు ఒకే సమయంలో మండల పార్టీకి సంబంధించినటువంటి మండల పార్టీ అధ్యక్షుడు, సింగిల్ విండో చైర్మన్, ఎంపీపీ లు కొంతమంది నాయకులు కలిసి ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో మాట్లాడితే, ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్. కౌన్సిలర్లతో పత్రిక విలేకరుల సమావేశాన్ని నిర్వహించి పుట్టమదు పై విమర్శలు గుప్పించారు. ఎవరికివారు సమావేశాలు నిర్వహించడం తో ఏమీ అర్థం కాని సామాన్య కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు చోద్యం చూస్తూ ఉండిపోయారు.ఇదిలా ఉండగా తమను ఏ వర్గానికి సంబంధించినటువంటి నాయకులు కనీసం పత్రిక సమావేశాలకు ఆహ్వానించడం లేదంటూ కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి దళిత సామాజిక వర్గం నేతలు ఆరోపిస్తున్నారు. అధికార పార్టీలో ఉంటూ గ్రూపు రాజకీయాలను స్థానికంగా ఉన్న నేతలు ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే గ్రూపు రాజకీయాలకు స్వస్తి పలకాలని పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు కోరుకుంటున్నారు. చూడాలి మరి మంత్రి ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

# కంటోన్మెంట్ బిజెపి అభ్యర్థి వంశీ తిలక్



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎట్టికేలకుమాదిగ సామాజికానికి చెందినడాక్టర్ వంశీ తిలక్ పేరు ఖరారు చేసిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి.గతం పునరావృతం కాకుండాజాగ్రత్తలు వహిస్తున్న బడా నేతలు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు చేపట్టిన సదాలక్ష్మి.అలాగే తొమ్మిది పోర్టు పోల్ లో సేవలు అందించారు.ముఖ్యంగా కీర్తి శేషులు సదాలక్ష్మి తొలి దళిత దేవాదాయశాఖ మంత్రి గా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారు.ఆమె భర్త టీ.వీ.నారాయణ 2016 లో పద్మ శ్రీ అవార్డు అందుకున్నారు.తల్లిదండ్రుల దీవెనతో విద్యాభ్యాసంలో చురుకుగా ఉంటూ 1996 మేడిసన్ పూర్తి చేసిన టి.వీ.వంశీ తిలక్.అలాగేఆయన వివిధ హోదాల్లో ప్రజలకు సేవలు అందించారు.తరాష్ట్రంలో త్వరలో జరగబోయే ఉప ఎన్నికకు సంబంధించిన బిజెపి అభ్యర్థి పేరును ప్రకటించడంతో నియోజకవర్గం బిజెపి శ్రేణుల్లో ఉత్సాహం మరింత డబుల్ అయ్యింది.రాజకీయ నేపథ్యంఉన్న కుటుంబం నుంచి వచ్చిన వంశీ తిలక్ ఈ ఉప ఎన్నికల్లో తన రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకుంటున్నారు.మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కంటోన్మెంట్ బిజెపి నుంచి పోటీ చేసిన శ్రీ గణేష్ బిజెపిని వీడి కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే.దినితో హైకమాండ్బలమైన నేత కోసం రాష్ట్ర బిజెపి నాయకులు తీవ్ర కసరత్తులు చేసి,మూగ్గురు పేర్లతో కూడిన జాబితాను అధిష్టానానికి పంపగా చివరికిటి.వీ.వంశీ తిలక్ పేరు ఖరారు చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత కారు ప్రమాదంలో మరణించారు.దీంతో సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.సెంటిమెంట్ని దృష్టిలో ఉంచుకొని శ్రీ రామ నవమి కి ఒక్క రోజు ముందు అభ్యర్థి పేరు ఖరారు చేశారు.తిలక్ మాట్లాడుతూ కేంద్రంలోనరెంద్ర మోడీ హవా నడుస్తోందని, జరగబోయే ఉప ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి అత్యధిక మెజారిటితోగెలుస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోరాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్,బి.ఎన్.శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామల కళ్యాణ మహోత్సవం

**ఊరురా సీతారాముల కళ్యాణం**
**తిలకించిన భక్తులు**





మంథని (ప్రశ్న న్యూస్) చైత్ర శుద్ధ నవమి గురువారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటల 25 నిమిషములకు పుష్యమి నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుముహూర్తమున మంథని పట్టణంలోని గోదావరి నది తీరమున గల శ్రీ సీతారామల ఆలయంలో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంనకు శాస్రోత్తంగా జరిపించారు. ఈ కళ్యాణాన్ని ఆలయ కమిటీ నిర్వాహకుడు గట్టు రాము వేద బ్రాహ్మణులచే నిర్వహించారు. అనాదిగా పట్టణంలోని బహగం లింగన్న జ్యోతి ల స్వగృహంలో కొల్లారపు వెంకట్రాం ఈ కళ్యాణ వేడుకలు నిర్వహించారు. అలాగే మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల్లో ఈ కళ్యాణ మహోత్సవం చూడముచ్చటగా జరిగింది. అనాదిగా పట్టణంలోని దహగం లింగన్న అదే విధంగా మంథని మండలంలోని శ్రీ అయ్యప్ప స్వామిఆలయంలో, కన్నాలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, మైదుపల్లి, ఉప్పట్ల, విలోచవరం, శ్రీరామ నగర్, సూరయ్య పల్లె తదితరు గ్రామాల్లోని ఆలలయాల్లో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు.

కళ్యాణం అనంతరం అన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీల నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని సీతారాముల అక్షింతలతో దీవెనలు అందుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## దేవతలగుట్టపై శాస్త్రోక్తంగా

# రాములోరి కళ్యాణం



బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) శ్రీరామ నవమి సందర్భంగా బడంగ్ పేట్ మున్సిఫల్ కార్పోరేషన్ పరిధిలోని దేవతల గుట్టపై గల స్వయంభూ హనుమాన్ ఆలయంలో శ్రీసీతారాముల కల్యాణాన్ని కన్నుల పండగగా నిర్వహించారు. కల్యాణం సందర్భంగా సీతా రాముల ఉత్సవ విగ్రహాలను



పట్టువస్త్రాలతో అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ వేధికపై శాస్త్రోక్తంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరస్సు పై జీలకర్ర బెల్లం ఉంచి ఆ తర్వాత మాంగళ్య ధరణ, తలంబ్రాల కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించగా సీతారాముల కళ్యాణ వేడుకలలో పాల్గోన్న వందలాధి మంది భక్తులు తన్మయత్వం పొందడంతో ఆలయ పరిసరాలన్ని రామ నామస్మరణతో మార్మోగిపోయాయి. కళ్యాణం అనంతరం భక్తులకు పవిత్ర తలంబ్రాలతో పాటు తీర్థప్రసాదాలు అందచేసారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటి చైర్మన్.సంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు, ఆలయ ధర్మకర్త. మందాడి శివారెడ్డి, పాల్గోనగా కళ్ళెం సంజీవరెడ్డి, కళ్ళెం ప్రకాష్ రెడ్డి, కళ్ళె.భారతి, కళ్ళెం నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, కళ్యాణ క్రతువును నిర్వహించగా వందలాధిగా పాల్గోన్న భక్తులు రామయ్య, సీతమ్మ తల్లీ కళ్యాణాన్ని తిలకించి పులకించి పోయారు.

# ఉప ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

**: ఆర్వో మధుకర్ నాయక్**
**18 నుంచి 25 వరకు ఉదయం**
**11 గంటల నుంచి 3 వరకు నామినేషన్ల**
**స్వీకరణ ఆర్వో మధుకర్ నాయక్**
**కంటోన్మెంట్ నియోజకవర్గంలో**
**232 పోలింగ్ కేంద్రాలు**
**సిద్ధం చేసిన అధికారులు**
**షెడ్యూల్ విడుదల అయ్యింది.**
**గస్తీ కూడా ముమ్మరం చేస్తాం**
**నియోజకవర్గం వ్యాప్తంగా**
**ఓటర్ల సంఖ్య 2,51,425**



కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ ఎన్నికలు జరుగుతున్న విషయం విదితమే.సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత గతమూడు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం అందరికి తెలిసిందే.ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కంటోన్మెంట్ లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది.ఈ నెల "18 వ తేదీ నుంచి 25 "వరకునామినేషన్లుస్వీకరిస్తామని నిన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డురూం లో విలేకరుల సమావేశంలో ఆర్వో మధుకర్ నాయక్ వెల్లడించారు.తరువాత "26 లో తారీఖు నుంచి 28 వరకు స్క్రూట్ని,"29 న విత్ డ్రాలు, వచ్చే నెల జూన్ 13 నా ఎన్నికలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.అలాగే సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో 232పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని,ఎక్కడ కూడా సమస్యాత్మకమైన పీఎస్ ఉలేవన్నారు.అదిగాక ఈ ఎన్నికలో పురుషులు 1,25,735 మంది, స్త్రీలు 1,25,627 మంది,జెండర్స్ 8,సర్వీస్ ఓటర్స్ పురుషులు 50, స్త్రీలు 5 మొత్తం కలిపి నియోజకవర్గంలో 2,51,425మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని ఆర్వో మధుకర్ నాయక్ వెల్లడించారు.అలాగే నియోజకవర్గంలో "85 ఏళ్లవయస్సు కల్గిన వయోవృద్ధులు, వికలాంగులు"ఫాం 12"ద్వారా వారి వివరాలు అందజేయాలని,వీరికి ప్రత్యేకంగా"హోం ఓటు" ఎన్నికల తేదీ ముందు ఓటు హక్కును వినియోగించుకునే విందుగా ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు.సుమారు నియోజకవర్గంలో వీరి సంఖ్య "2400" పై చిలుకు ఉంటుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు.232 బుత్ లలో 113 లోకేషన్స్ లో "5 మోడల్ కోడ్పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్వో మధుకర్ నాయక్ తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ విషయానికి వస్తే గత వారం రోజుల క్రితం బోర్డులోవిధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు.గత నెల మార్చ్ "16"నుంచి ఫ్లాయింగ్ స్క్వార్డ్ పోలీసులు అస్మదీయులు నుంచి వసూలు చేసిన 64,7100/ . అలాగే భవిష్యత్తులో మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ఆర్వో మధుకర్ నాయక్ వెల్లడించారు.అదిగాక తనతో పాటు ఏఆర్వో లు నలుగురు ఉన్నారని ఆయన తెలిపారు.ఏఆర్వో ఆర్ ఎస్.చంద్రవతి న్యాయ అధికారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.ఏఆర్వో డిఎవో ఆర్డీవో సికింద్రాబాద్ బి.పాల్ సింగ్.ఏఆర్వో హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్.ఏఆర్వో ఎంఆర్వో తిరుమలగిరిమండలం ఎస్.అశోక్ కుమార్.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్, ట్యాక్స్ సూపరింటెండెంట్ వెంకటరమణ,సినియర్ అసిస్టెంట్ ఉమానంద్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా

# సీత రాముల కళ్యాణం మహోత్సవం

**శ్రీరామ నామ స్మరణతో మార్మోగిన మందిరం**



నందిగామ( ప్రశ్న న్యూస్) నందిగామ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో సీత రాముల వారి కల్యాణ మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది.నందిగామ గ్రామంలోని శ్రీ శివ రామ అంజనేయల మందిరంలో జరిగిన కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సీతారాముల వారి ఆశీర్వాదం,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సీతారాముల వారి వివాహం చూస్తుంటే ఎన్నో జన్మల పుణ్యఫలం లభిస్తుందని,శ్రీరాముడు ప్రపంచంలో గొప్ప వ్యక్తి ,ప్రతి ఒక్కరికీ ఆదర్శ ప్రాయుడు ,తల్లి తండ్రులు అంటే ఎంతో భక్తి భావం గలవాడు , అన్నదమ్ముల బంధాన్ని తెలియజేయడంతో మార్గదర్శుడు,భార్య భర్తల అన్నోన్య జీవితానికి ప్రతీక అని ,ఓర్పుమాటల్లో సహనశీలి అలాంటి వారు ఈనాటి సమాజంలో ఎవ్వరూ ఉండరనీ ,వారి విలువల్ని గుర్తుచేసుకున్నారు. మధ్యాహ్నం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సీతారామ కళ్యాణంలో పాల్గొన్న తలసాని, కార్పొరేటర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) సనత్ నగర్ లోని హనుమాన్ దేవాలయం లో నిర్వహించిన సీతారాముల కళ్యాణం సందర్భంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పట్టువస్త్రాలు సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పొరేటర్ పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు



పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ ఎస్వీఆర్ హిల గ్రౌండ్ లోని ఆలయం లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరై కళ్యాణ వేడుకల పూజలలో పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నూతన చలివేంద్రం ఏర్పాటు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) సత్యసాయి సేవా సమితి,ఆధ్వర్యంలో గచ్చిబౌలి ఔటరు రింగ్ రోడ్డు వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికై చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి సేవా సంస్థలు మానవసేవే మాధవసేవ,మాధవసేవే మానవసేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామన్న,రామారావు, దయాసాగర్,లక్ష్మినారాయణ, కనుంగో, రాహుల్ సాగర్ ,దీప్తి, ఉషారాణి, అరుణ, రాంమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి బాపునగర్ లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బాపునగర్ లో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో సీతారాముల కళ్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసిన జై హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, సీతారాముల కల్యాణానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా సీతాసమేతుడైన శ్రీరామచంద్రున్ని ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. ఉదయం 11గంటల ప్రాంతంలో వేదమంత్రాలు,ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కల్యాణాన్ని ఎంతో కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు సీతారాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో జై హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు, రాజు,సుధాకర్ రెడ్డి,మహేష్ చారి, తిరుమల చారి, శంకర్ రాజు,శంకర్ ప్రభాకర్,కృష్ణ గౌడ్,సత్యం, ప్రవీణ్ గౌడ్, జీవన్,రంగస్వామి,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో ఆకట్టుకున్న నృత్య రూపకం



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోనీ శిల్పారామంలో శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకొని రాధా మోహన్ ఆధ్వర్యంలో వారి శిష్య బృందం "రామాయణం" నృత్య రూపకం ప్రదర్శించి చూపరులను ఎంతగానో మెప్పించారు. సీతారాముల జననం, విశ్వామిత్రని తో కలిసి అడవులకి వెళ్లి యాగరక్షణ చేసి రాక్షసులను సంహరించడం, జనకమహారాజు ఏర్పాటుచేసిన సీత స్వయంవరంకి వెళ్లి శివ ధనుస్సు విరచి సీతను వివాహం చేసుకోవడం, కైకేయి మాటకు కట్టుబడి సీత రాముడు లక్ష్మణుడు వనవాసానికి వెళ్లడం, దశరథ మహారాజు చనిపోవడం, శ్రీరామ పాదుకలకు పట్టాభిషేకం,అడవుల నివాసం,సీత అపహరణం, జటాయు సంహారం, హనుమంతుడు కలవడం, వాలి సుగ్రీవుల యుద్ధం, సుగ్రీవునికి రాజ్యం అప్పగించడం, సీతాన్వేషణ, రామవారధి, ఆంజనేయ లంక దహనం,రావణాసురుడు రాముడి యుద్ధం, విభీషణుడు అభ్యము, రవాణా సంహారం , సీత అగ్ని ప్రవేశం, సీతారాముల పట్టాభిషేకం మొదలైన ఘట్టాలు కళాకారులూ చక్కగా అభినయించారు. ఈ కార్యక్రమంలో అముక్త, మాన్సి, రిషిత, శాన్వి, హిరణ్మయి, చైత్ర, సహస్ర మొదలైన కళాకారులు పాల్గొన్నారు.

# కిష్టాపూర్ అంగరంగవైభవంగా శ్రీసీతా రాముల కళ్యాణం మహెూత్సవం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కిష్టాపూర్, రాంపూర్, లో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు శ్రీ సీతారాముల కళ్యాణం వేడుక చూడటానికి వివిధ ప్రాంతాలలో నుండి భక్తులు తరలివచ్చారు ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు మాజీ సర్పంచ్ తిరునగరి గోదావరి వెంకట రాములు చేతుల మీదుగా శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు తదుపరి కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ధర్మానికి కాపాడటంలో రాముని మించిన దేవుడు లేడని వారు తెలిపారు సీతారాముల విశిష్టతను కొనియాడారు , సీతారాముల పవిత్ర బంధం భావితరాలకు ఆదర్శమని , శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని , సీతారాముల ఆశీస్సులు కిష్టాపూర్ గ్రామ ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకర్షించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్‌లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి పరిధిలోని మంజీర డైమండ్ హిట్స్, నవోదయ కాలని, నేతాజీ నగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహెూత్సవాల్లో ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తదితర ఆలయ కమిటీ,అసోసియేషన్ సభ్యులు శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ఆచరణీయమని దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రాముడు చూపించిన ధర్మమార్గం వైపు మనల్ని నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన కర్తవ్యాలను, బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవమని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంజీర డైమండ్ హిట్స్ కాలనీ,నవోదయ కాలనీ, నేతాజీ నగర్ కాలనీ వాసులు,భక్తులు,డివిజన్ పరిధిలోని బిజెపి నాయకులు,స్థానిక కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ రాముల వారి కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎమ్మెల్యే డాక్టర్ రోహిత్ దంపతులు



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మెదక్ లో శ్రీరాముల కళ్యాణం భద్రాచలంలో జరిగినట్టు నాకు చాలా సంతోషంగా అనిపించింది ఎమ్మెల్యే అన్నాడుశ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే రోహిత్ అనంతరం స్వామివారి కల్యాణంలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారుఈ సందర్భంగా మాట్లాడుతూ మెదక్ ను అభివృద్ధి దిశల్లో తీసుకపోతాను అన్నాడునిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పెండింగ్ ఉన్నా పనులను త్వరలో చేస్తా అన్నాడుధర్మాన్ని కాపాడటంలో రామున్ని మించిన దేవుడు లేడని అని అన్నారు. సీతారాముల విశిష్టతను కొనియాడారు. సీతారాముల పవిత్రబంధం భావితరాలకు ఆదర్శమని, శ్రీ రామచంద్రుడి పాలన ప్రపంచ దేశాలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఆ సీతారాముల ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాష్యం మధుసూదనాచారి మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ఆలయ కమిటీ అధ్యక్షుడు బండ నరేందర్ నగరం మల్లేశం సకలం శ్రీనివాస్ నందిని శ్రీనివాస్ బద్రి యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్.

# శ్రీరాముడి కళ్యాణానికి పొంగులేటి బ్రదర్స్



భద్రాచలం(ప్రశ్న న్యూస్ ) భద్రాచలంలో జరుగుతున్న సీతారామస్వామి కళ్యాణ మహెూత్సవ వేడుకకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయన సోదరుడు ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు సాంప్రదాయ దుస్తుల్లో పొంగులేటి బ్రదర్స్ అందరినీ ఆకర్షించారు. భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు ఆలయ ఈవో రమాదేవి వారికి గణ స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు

# భద్రాద్రి రామయ్య కళ్యాణాన్ని తిలకించిన ఉపముఖ్యమంత్రి



భద్రాచలం(ప్రశ్న న్యూస్ ) శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచల క్షేత్రంలోని మిథిలా స్టేడియంలో నిర్వహిస్తున్న.సీతారాముల కల్యాణ మహెూత్సవానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి అశేషంగా హాజరైన భక్తుల మధ్య కూర్చొని సీతారాముల కల్యాణ వైభోగాన్ని కనులారా తిలకిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించారు.

# చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా (ప్రశ్నన్యూస్)సోలీస్ ఐ కేర్ హాస్పిటల్ సొంత ఖర్చులతో ఈసీఐఎల్ , రాధిక థియేటర్ చౌరస్తా, వంపుగూడ లో మూడు చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా గౌరవ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు విచ్చేసి సోలిస్ హాస్పిటల్ డైరెక్టర్ నందనంపాటి భార్గవ్ రామ్ గారితో కలిసి ప్రారంభోత్సవం చేశారు .. గత 15 సంవత్సరముల నుండి ఎండాకాలంలో పేదలకు చల్లటి త్రాగు నీరు మరియు మజ్జిగ ఇవ్వడం ఎంతో పుణ్యం వస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు.. ఈరోజు శ్రీరామనవమి సందర్భంగా పానకం, మజ్జిగ, ఇచ్చారు.. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, మహేష్ సుబ్బారావు, చంద్రశేఖర్ విజయేందర్ రెడ్డి, కుమారస్వామి, రహీం, సంధ్య విజయలక్ష్మి నీరజ మోహన్ రంగారెడ్డి ముఖేష్, రాజశేఖర్ రెడ్డి, సాయి రెడ్డి, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు..

# అయోధ్యలో సీతారామ కళ్యాణం తిలకించడం మన పూర్వజన్మ సుకృతం: కార్పొరేటర్ బండారి శ్రీవాణి



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) శ్రీ రామనవమి సందర్భంగా రామంతపూర్ లోని పలు ఆలయాల్లో జరిగిన సీతారాముల కళ్యాణ మహెూత్సవంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు దంపతులు సీతారాముల కల్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామంతపూర్ ఇందిరా నగర్ లో శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయం, రాజేంద్రనగర్ హనుమాన్ దేవాలయం,శారద నగర్ కమ్యూనిటీ హాల్, శ్రీరామ కాలనీ అమ్మవారి దేవాలయం, శ్రీనగర్ కాలనీలోని హనుమాన్ దేవాలయం,ప్రగతి నగర్ కమ్యూనిటీ హాల్ ,నల్ల పోచమ్మ అసోసియేషన్ నెహ్రూ నగర్ లో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహెూత్సవంలో ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సీతారామ కళ్యాణం లో పాల్గొనడం ముఖ్యంగా ఈసారి అయోధ్యలో శ్రీరామ కళ్యాణాన్ని మనమందరం తిలకించడం మన పూర్వజన్మ సుకృతం అని, సీతారాముల ఆశీర్వాదాలు మన అందరికీ ఉండాలని ఆ దేవుడిని కోరుకున్నానని ఈ సందర్భంగా అన్నారు.

ఈ కార్యక్రమంలో సత్యనారాయణ స్వామి దేవాలయం కార్యనిర్వాహ అధికారి సత్యచంద్రారెడ్డి, చైర్మన్ కోట్లనరసింహారెడ్డి, అర్చకులు తిరుపతాచార్యులు, శేషు పంతులు, బిజెపి ప్రధాన కార్యదర్శి సంకూరి కుమారస్వామి, దళిత మోర్చా అధ్యక్షుడు పడిగం నగేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వేముల తిరుపతయ్య, కందకట్ల దయానంద రెడ్డి, వంగాల సంతోష్ గుప్త, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కీలక అంశాలపై కేసీఆర్ మౌనం

కాని కేసీయార్ ఇంతవరకు మాట్లాడకపోవటమే చాలా మందిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది.

## బీజేపీని విమర్శించలేకపోతున్న రాజకీయం

ఒకపుడు కేంద్రప్రభుత్వానికి లేదా బీజేపీకి వ్యతిరేకంగా ఏ చిన్న అవకాశం దొరికినా ఆకాశమే హద్దుగా కేసీయార్ రెచ్చిపోయిన విషయం అందరికీ తెలిసిందే. అలాంటిది అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కూతురును ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఈడీ, సీబీఐలు అరెస్టులు చేసినా సైలెంట్ గా ఉన్నారు. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న టెలిఫోన్ ట్యాపింగ్. ట్యాపింగ్ అంశంపై విచారిస్తున్న స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటికే సుమారు పదిమంది పోలీసు అధికారులను అరెస్టు చేశారు. వీరంతా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ప్రత్యర్థుల ఫోన్లను తాము టార్గెట్ చేసి వారి ఫోన్లను ఎలా ట్యాపింగ్ చేసింది పూసగుచ్చినట్లు చెప్పినట్లు మీడియాలో ప్రచారం జరుగుతోంది. లీకులద్వారా అందుతున్న అరెస్టయిన పోలీసు అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం ప్రభుత్వంలోని పెద్దతలకాయ ఆదేశాల ప్రకారమే ట్యాపింగ్ జరిగిందని వాంగ్మూలాలు ఇచ్చారని అంటున్నారు. ఇదే విషయమై మంత్రులు, అధికార కాంగ్రెస్ నేతలు, కేంద్రమంత్రి, బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరులంతా ట్యాపింగ్ కు బాధ్యులుగా కేసీయార్, కేటీయార్, హరీష్ రావులపైనే ఆరోపణలు చేస్తున్నారు. వ్యతిరేకులంతా ట్యాపింగ్ అంశంలో కేసీయార్ పై చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీయార్ ట్యాపింగ్ విషయమై అన్నీ వివరాలు చెబుతానన్నారు. ట్యాపింగ్ జరిగిందా లేదా.? ట్యాపింగ్ లో ఎవరిని అరెస్టుచేయాలనే విషయాన్ని కూడా మూడు నాలుగు రోజుల్లో చెబుతానని చెప్పారు. ఈ మాటచెప్పి పదిరోజులు అవుతున్నా ఇంతవరు నోరిప్పలేదు.

## కవిత అరెస్టుపైనా స్పందించలేదు

ట్యాపింగ్ అంశమైనా, కవిత అరెస్టుపైనా కేసీయార్ ఎందుకని నోరిప్పటంలేదు ? కూతురిని చూడటానికి కేసీయార్ ఢిల్లీకి కూడా వెళ్ళలేదు. తన హయాంలో జరిగిన టెలిఫోన్ ట్యాపింగ్ కు బాధ్యత వహించాల్సింది కేసీయారే అని అందరికీ తెలుసు. పైగా తమ హయాంలో ట్యాపింగ్ జరిగిందని స్వయంగా కేటీయారే అంగీకరించారు. కొడుకు ట్యాపింగ్ జరిగిందని అంగీకరించిన తర్వాత ట్యాపింగ్ జరగలేదని కేసీయార్ అనేందుకు లేదు. ట్యాపింగ్ తో తనకు సంబంధంలేదని తప్పించుకునేందుకూ లేదు. ఏ రకంగా చూసినా తేనెతుట్టెను కదలించినట్లే అవుతుందని కేసీయార్ భావించినట్లున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. మేడిగడ్డ కుంగిపోవడం, ఫోన్ ట్యాపింగ్ చేయడం, కవిత అరెస్టుపై తాను స్పందిస్తే ఇంకా ఎక్కువ చర్చ జరుగుతుందని అందుకే వీలైనంత కామ్ గా ఉండటం మంచిదన్న భావనకు వచ్చారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## రేవంత్ బీజేపీలో చేరుతారని ప్రచారం చేస్తే బీఆర్ఎస్‌కు ఏమి లాభం.?

గతంలో ఈటల రాజేందర్ బీజేపీలో చేరి హుజూరాబాద్ లో పోటీ చేసినప్పుడు వచ్చే ఎన్నికల నాటికి ఆయన కాంగ్రెస్ లో చేరిపోతారని కేటీఆర్ ప్రతీ ఇంటర్వ్యూలో చెప్పేవారు. కేసీఆర్ అసలు ఈటల గురించి స్పందించేవారు కాదు. ఇప్పుడు కేటీఆర్ తో పాటు కేసీఆర్ కూడా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారని అంటున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వల్ల రేవంత్ రెడ్డి మీద కాంగ్రెస్ హైకమాండ్ లో అనుమానం కల్పించాలన్న వ్యూహం కావొచ్చు. నిజానికి రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ కాకుండా ఉండేందుకే ఆయనను పలుమార్లు అరెస్టు చేయించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. అప్పుడు నమ్మని కాంగ్రెస్ హైకమాండ్ ఇప్పుడు ఎలా నమ్ముంతుందన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. కీలక అంశాలపై స్పందించకుండా రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్తారంటే బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేస్తారా అన్న ప్రశ్న కూడా సహజంగానే వస్తుంది. కానీ కేసీఆర్ స్ట్రాటజీ అంతే కనిపిస్తోంది. ఫలితాలు ఎలా ఉంటాయన్నది జూన్‌లో తేలే అవకాశం ఉంది.

# మాకు ఏమిచ్చారని మీకు ఓటేయాలి

వాయనాడ్ నుంచే పోటీకి మొగ్గు చూపారు. ముమ్మరంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాహుల్ గాంధీ తరఫున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దీని పరిధిలోని వివిధ అసెంబ్లీ స్థానాల్లో రోడ్ షోల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ/ఎన్డీఏ కూటమిపై నిప్పులు చెరిగారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఓటు అడిగే కనీస హక్కు బీజేపీకి గానీ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి గానీ లేదని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. దక్షిణాదికి ఏమిచ్చారని ఓటు వేయాలని ప్రశ్నించారు. అబ్ కీ బార్ 400 పార్ అనే స్లోగన్ వినడానికి బాగానే ఉన్నప్పటికీ అన్ని సీట్లు రాబోవని ధీమా వ్యక్తం చేశారు.తన 10 సంవత్సరాల హయాంలో దేశాన్ని మోదీ భ్రష్టు పట్టించారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలు కూడా భారత్‌లో అంతర్భాగమేనని గుర్తు చేశారు. ఈ మధ్యకాలంలో మోదీ ఎందుకు దక్షిణాది రాష్ట్రాల్లో పర్యటిస్తోన్నారు? గుజరాత్‌కు కేటాయించిన బుల్లెట్ రైలును దక్షిణాదికి కూడా ఇస్తామని ఇప్పుడే ఎందుకు మేనిఫెస్టోలో పెట్టారని నిలదీశారు. రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, హోం మంత్రి, రక్షణ మంత్రి.. వంటి కీలక పదవుల్లో దక్షిణాది వారిని ఎంపిక చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడో నిషేధించాయనీ పేర్కొన్నారు. వాయనాడ్‌లో పోటీలో ఉన్న ఎల్డీఎఫ్ అభ్యర్థికి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎందుకు మద్దతు ఇవ్వట్లేదని నిలదీశారు. బీజేపీ అభ్యర్థి సురేంద్రన్‌కు అండగా నిలిచారని విమర్శించారు.

# నీకు చేతకాకపోతే రాజనీమా చెయ్

ఉండే నీతుల నాని మాట్లాడితే రెండు చెప్పులు తీసుకుని కథలు కథలుగా చూపిస్తుంటాడని అన్నారు. నీతుల నానీ, నీకు పదవి ఇచ్చింది పవన్ కల్యాణ్ ను, నన్ను తిట్టడానికా? అని ప్రశ్నించారు. నీతుల నానీ బందరులో ఏం అభివృద్ధి చేశారో చెప్పే దమ్ము నీకు ఉందా? అని ప్రశ్నించారు. ఈ సైకో జగన్ ఒక్కో ప్రాంతంలో ఒక్కో సైకోను తయారు చేసి మమ్మల్ని మానసికంగా దెబ్బతీయాలని ప్రయత్నిస్తున్నాడు కానీ మేం బుల్లెట్లకే భయపడలేదు ఈ సైకోలకు భయపడతామా? అంటూ వ్యాఖ్యానించారు. బందరు బైపాస్ రోడ్డులో నితీశ్ అనే వ్యక్తి రూ.150 కోట్లతో మాల్ కడుతుంటే ఎన్‌ఓసీ ఇవ్వకుండా ఈ నీతుల నాని అడ్డుపడ్డాడని చంద్రబాబు ఆరోపించారు. "వైసీపీకి ఓటేస్తే ఏం చేస్తారు? అవినాశ్ రెడ్డిని అరెస్ట్ నుంచి తప్పించేందుకు ఆ అధికారాన్ని ఉపయోగిస్తారు. జగన్ మోహన్ రెడ్డీ బాబాయ్ పై గొడ్డలి వేటు ఎవరేశారు? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పి ఆ తర్వాత ఓటు అడుగు చెప్పే ధైర్యం నీకు ఉందా? ఆయన కన్న కూతురు, నీ చెల్లెలు మొత్తం వాస్తవాలన్నీ చెప్పింది. ఒకప్పుడు బాబాయ్ గొడ్డలి పోటు అంశాన్ని మాపై వేశారు ఆ తర్వాత కోడికత్తి డ్రామా నిన్న చూస్తే గులకరాయి డ్రామా. గులకరాయి ఎవడో వేస్తే నేను, పవన్ కల్యాణ్ వచ్చి హత్యాయత్నం చేశామంట. డిపార్ట్ మెంట్ నీది కరెంట్ పోతే మేం కారణమా? నీకు చేతకాకపోతే రాజీనామా చెయ్ నువ్వు మీటింగు పెట్టుకో నీకు కూడా మేం కరెంట్ ఇస్తాం ఎక్కడా కరెంట్ ఆఫ్ కాదు. ఒక దళితుడ్ని చంపి డోర్ డెలివరీ చేసిన దుర్మార్గుడు ఈ ముఖ్యమంత్రి. దళితులకు శిరోముండనం చేసిన వ్యక్తిని ఎమ్మెల్యేగా పెట్టుకున్నాడు, నిన్ననే అతడు దోషి అని తేలింది. జడ్జిలపై వ్యాఖ్యలు చేసిన ఒక ఎన్నారైని పక్కనబెట్టుకుని తిరుగుతున్నాడు ఈ జగన్" అంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు.

# బీఆర్ఎస్ పునాదులు లేకుండా చేస్తాం

నల్గొండ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కూడా ఉండదని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన వ్యాఖ్యలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఘాటుగా స్పందించారు. దోపిడీ సొమ్ముతో కేసీఆర్ తమ పార్టీ ఎమ్మెల్యేలను కొనాలని చూస్తున్నారా అంటూ ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే హైదరాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యలయం పునాదులు కూడా లేకుండా చేస్తామంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండ పట్టణంలో పర్యటించిన సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. పర్యటనలో భాగంగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం శ్రీరామనవమి వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి చెందిన 30 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తామంటున్నారని కానీ తాము వద్దంటున్నామని కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు. తాము తలుచుకుంటే కనీసం 9 మంది ఎమ్మెల్యేలు కూడా బీఆర్ఎస్ పార్టీలో ఉండరని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి లిల్లీ పుట్ అంటారా అంటూ కేసీఆర్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రజల నుంచి వచ్చిన నాయకుడని దొంగ పాస్‌పోర్టులు తయారు చేయలేదన్నారు. కూతురు జైలుకు పోయినా బుద్ధి మారలేదా అంటూ కేసీఆర్‌ను కోమటిరెడ్డి దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖం చూసే ధైర్యం లేకనే రెండు సార్లు కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని కోమటిరెడ్డి ఆరోపించారు. త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాదని 12 నుంచి 13 సీట్లలో కాంగ్రెస్ మాత్రమే గెలుస్తుందన్నారు. కవిత జైలుకు వెళ్లాక కేసీఆర్‌కు పిచ్చెక్కినట్టు ఉందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. అందుకే రేవంత్ రెడ్డి బీజేపీలోకి పోతున్నారంటూ ఏవేవో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రెండేళ్లైనా కవితకు బెయిల్ రాదని వెంకట్ రెడ్డి తెలిపారు.

# జగన్ సారా వ్యాపారి అయ్యారు

అన్నారు. కృష్ణా జిల్లా పెడనలో ప్రజాగళం బహిరంగ సభ నిర్వహించారు. ఇందులో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబుతో కలిసి పవన్ కల్యాణ్ మాట్లాడారు.
ఏపీలో బలమైన ప్రభుత్వం ఉన్నపుడే అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతుందని పవన్ కల్యాణ్ అన్నారు. పదవుల కోసం కూటమి ఏర్పడలేదని ప్రజా సంక్షేమం కోసమని వివరించారు. మద్యనిషేధం చేస్తానని చెప్పి సారాను, కల్తీ మద్యాన్ని జగన్ మోహన్ రెడ్డి ప్రవహింపజేస్తున్నారని పవన్ విమర్శించారు. మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ సారా వ్యాపారిగా మారారని ఎద్దేవా చేశారు. ఇసుక, మద్యం మాఫియాతో వైసీపీ నాయకులు దోచుకుతింటున్నారని తెలిపారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీని ప్రకటిస్తామని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.

## పేదలను దోచేసి క్లాస్ వార్ అని మాట్లాడతాడు

జగన్ మాట్లాడితే క్లాస్ వార్ క్లాస్ వార్ అని మాట్లాడతాడు. క్లాస్ వార్ అంటే డబ్బున్న వాడు పేదవాడిని దోచేయడం. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదట పొట్టకొట్టింది పేదవాడినే. రూ.337 కోట్ల జాతీయ ఉపాధి హామీ నిధులను దారి మళ్లించారు. కేవలం 6.22 కోట్లు మాత్రమే ఉపాధి హామీ పథకం కోసం ఖర్చు చేశారు. దేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు ఎక్కువగా జరిగిన రాష్ట్రమని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సాధ్వీ నిరంజన్ గారు పార్లమెంట్ సాక్షిగా వెల్లడించారు. పోలీసుల శ్రమ దోపిడీ చేసిన వ్యక్తి జగన్. టీఏ, డీఏలు ఇవ్వలేదు. సకాలంలో జీతాలు వేయడం లేదు. వారాంతపు సెలవు ఇస్తానని హామీ ఇచ్చి నెరవేర్చలేకపోయాడు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ. 450 కోట్లు దారి మళ్లించి దోపిడీ చేశారు. 900 చేనేత సంఘాలకు ఒక్కో సంఘానికి రూ.80 లక్షల నుంచి కోటి వరకు రావాల్సిన ఆప్కో నిధుల రాకుండా చేసిన వ్యక్తి జగన్. మత్స్యకారులకు ఉపాధి కల్పించలేకపోగా వాళ్ల పొట్టకొట్టాలని జీవో నెంబర్ 217 తీసుకొచ్చాడు. ఇలాంటి వ్యక్తి క్లాస్ వార్ గురించి మాట్లాడుతున్నాడు.

## విద్యుత్ కొనుగోళ్లలో రూ. 27,500 కోట్లు దోచుకున్నారు

వైసీపీ అధికారంలోకి వచ్చిన ఈ ఐదేళ్లలో కరెంటు బిల్లులను పదిసార్లు పైగా పెంచారు. రకరకాల ఛార్జీల పేరుతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు. శ్రీ చంద్రబాబు నాయుడు గారి హయాంలో యూనిట్ ధర రూ.5 ఉంటే ఇప్పుడు రూ.18కు పెరిగిపోయింది. చంద్రబాబు గారు 20 ఏళ్లకు చేసుకున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్లు రద్దు చేయడంతో ఈ దుస్థితి దాపురించింది. చంద్రబాబు గారు అధికారంలో ఉండగా ఒక్కసారి కూడా కరెంటు ఛార్జీలు పెంచలేదు. ఈ రోజు కరెంటు బిల్లులు చూస్తే జేబులకు చిల్లు పడేలా కనిపిస్తున్నాయి. కరెంటు కోనుగోళ్లలోనే దాదాపు రూ. 27,500 కోట్లు అవినీతి జరిగింది" అని అన్నారు.

# అభ్యర్థులకు అలర్ట్

నాల్గో దశ ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. దాంతో గురువారం నుంచే ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలవుతుంది. ఏప్రిల్ 25న నామినేషన్ స్వీకరిస్తారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ గడువు ఏప్రిల్ 29న ముగియనుంది. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4న ఓట్లు లెక్కించి విజేతల్ని ప్రకటించనున్నారు.

## అభ్యర్థులు ఎంత డిపాజిట్ చేయాలంటే..

పార్లమెంటుకు పోటీ చేసే జనరల్ అభ్యర్థులు రూ.25,000, అసెంబ్లీకి పోటీ చేయనున్న అభ్యర్థులు రూ.10,000 ధరావతు చెల్లించాల్సి ఉంటుందని ఈసీ తెలిపింది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు జనరల్ అభ్యర్థులు చెల్లించే మొత్తంలో 50 శాతం చెల్లిస్తే సరిపోతుంది. ఈ నామినేషన్ ప్రక్రియ రికార్డు చేసేందుకు నామినేషన్లను స్వీకరించే చోట పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా అభ్యర్థుల ఊరేగింపులను, నామినేషన్ దాఖలు చేసే ప్రక్రియను సైతం వీడియో రికార్డింగ్ చేస్తారు.

## నామినేషన్లు దాఖలు చేసేటప్పుడు అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలి.
- పార్లమెంటుకు పోటీచేసే అభ్యర్థులు ఫారమ్ 2ఏ, అసెంబ్లీకి పోటీ చేసేవారు ఫారమ్ 2బి లో ధరఖాస్తు చేయాలి.
- నోటిఫైడ్ తేదీలలో ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుంది.
- పబ్లిక్ సెలవు దినాలలో నామినేషన్ స్వీకరించబడదు.
- అభ్యర్థులు గరిష్టంగా 4 సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చు.
- నామినేషన్లను ఆర్ఓ కు గానీ, సంబంధిత ఏఆర్ఓకు మాత్రమే సమర్పించాలి.
- అభ్యర్థి తన నామినేషన్‌ను నేరుగా గానీ, తన ప్రపోజర్ ద్వారా గానీ సమర్పించవచ్చు.
- అభ్యర్థి నామినేషన్‌తో పాటు తమ పేరిట కొత్తగా తెరిచిన బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించాలి.
- 2 కంటే ఎక్కువ నియోజకవర్గాల నుండి అభ్యర్థులు నామినేషన్లను ఫైల్ చేయడం కుదరదు.
- నామినేషన్ల దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధిలో గరిష్టంగా 3 వాహనాలు అనుమతించనున్నారు
- అభ్యర్థితో సహా ఐదుగురు వ్యక్తులు మాత్రమే ఆర్ఓ ఆఫీస్‌లోకి ప్రవేశించవచ్చు.
- నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయనున్నారు.
- అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేశారు.
- సువిధ యాప్ ద్వారా నామినేషన్లను దాఖలు చేసే అవకాశం ఉన్నప్పటికీ, వాటి కాపీలను భౌతికంగా ఆర్ఓకు అందజేయాల్సి ఉంటుంది.
- ఫారమ్-26 ద్వారా తన అఫడవిట్‌ను సమర్పించాలి.
- ఫారమ్ 26 స్టాంప్ పేపర్ యొక్క విలువ రూ. 10 లేదా అంతకంటే ఎక్కువ ఉండాలి.
- భౌతిక స్టాంప్ పేపర్ అందుబాటులో లేకుంటే %జు% స్టాంప్ కూడా ఉపయోగించవచ్చు.
- అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచీ, ఖర్చు అతని ఖాతాలో లెక్కించడం జరుగుతుంది.
- పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తలను సైతం అభ్యర్థి ఖాతాలో లెక్కించనున్నారు.

# అయోధ్యలో అద్భుతఘట్టం

బొట్టులా 58 మిల్లీమీటర్ల పరిమాణంలో, 3-3.5 నిమిషాలపాటు ప్రసరించాయి. అయోధ్య రామాలయ నిర్మాణం చేపట్టే సమయంలోనే శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుల కోరిక మేరకు కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ-సీబీఆర్ఐ శాస్త్రవేత్తలు ఇలా శ్రీరామనవమి రోజున సరిగ్గా మధ్యాహ్నం పూట సూర్యతిలకం వచ్చేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అయితే ఈ సూర్యతిలకం ఏటా శ్రీ రామ నవమి రోజున అయోధ్యలో కనువిందు చేయనుంది. ఇక అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం పూర్తి చేసుకున్న తర్వాత తొలిసారి ఈ అపూర్వ ఘట్టం చోటు చేసుకోవడం విశేషం.

అయితే మరో 19 సంవత్సరాల పాటు శ్రీరామనవమి రోజు బాలరాముడి విగ్రహంపై ఇలా సూర్య తిలకం ఏర్పడనుంది. సూర్య తిలకం ఏర్పడిన సమయంలో గర్భగుడిలో ఉన్న అర్చకులు బాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఇక అయోధ్యలో రాముడి నుదుటిపై ఇలా సూర్య కిరణాలు ప్రసరించేందుకు ఎన్నో ఏర్పాట్లు చేశారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్-ఐఐఏ శాస్త్రవేత్తలను, పరిశోధకులను కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ-సీబీఆర్ఐ సంప్రదించింది. దీంతో శాస్త్రవేత్తలు పూర్తిగా అధ్యయనం చేసి ఆలయం మూడో అంతస్తు నుంచి గర్భగుడిలో ప్రతిష్ఠించిన బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా ఏర్పాట్లు చేశారు. కొన్ని పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. వీటన్నింటినీ బెంగళూరులోని ఆప్టికా అనే సంస్థ సమకూర్చింది. అయోధ్య రామ మందిరం 3 అంతస్థులకు పైన శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక ప్రత్యేక పరికరాన్ని ఏర్పాటు చేశారు. దాని నుంచి పైపు గుండా సూర్య కిరణాలు లోపలికి ప్రవహిస్తాయి. సూర్యుడి నుంచి కాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరాన్ని కూడా ఉంచారు. అది సూర్యకాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. తిరిగి శ్రీరామనవమి రోజున మళ్లీ ముందుగా నిర్దేశించిన చోటుకు తీసుకువస్తుంది. దీన్ని ఏర్పాటు చేయకముందే ప్రతి సంవత్సరం శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కించి.. దాని ఆధారంగా బిగించారు.

ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను ఏర్పాటు చేశారు. అయితే ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుందని.. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని అని శాస్త్రవేత్తలు వెల్లడించారు.అయితే ఏటా సూర్యకిరణాలు అదే ప్రాంతంలో ఎలా పడతాయి వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా అనే ప్రశ్నలు, సందేహాలు తెరపైకి రావడంతో వాటన్నింటినీ అధిగమించేందుకు మరో వ్యవస్థను కూడా ఏర్పాటు చేశారు.
గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం అనే వ్యవస్థను రూపొందించి ఇందులో ఉపయోగించారు. ఇక అయోధ్యలో శ్రీరామనవమి సందర్భంగా ఏర్పడే ఈ అద్భుతాన్ని వీక్షించేందుకు ఇప్పటికే లక్షలాది మంది భక్తులు అక్కడికి చేరుకున్నారు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తుల కోసం ఈ అపురూప ఘట్టాన్ని ప్రత్యక్షప్రసారం చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

# సాగునీరు కాదు కనీసం తాగునీళ్లయినా ఇవ్వండి

దృష్టి సారించాలని కలెక్టర్లను చీఫ్ సెక్రటరీ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజూ గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సరఫరాపై సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, నోడల్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించాలని ఆదేశించారు. అయితే కొన్ని చోట్ల తాగునీటి సమస్యలు ఉన్నాయని మీడియాలో వస్తున్నాయి. వాటి ఆధారంగా విపక్షాలు విమర్శలు చేస్తున్నాయి.

# నేత్రపర్వంగా భద్రాద్రి రామయ్య కల్యాణం

తలంబ్రాలు సమర్పించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖతో పాటు ప్రజాప్రతినిధులు వేడుకలో పాల్గొన్నారు. ఇక స్వామి వారి కల్యాణానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్లు, కూలర్లు పెట్టించారు. భక్తుల కోసం 5 లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు, లడ్డూ ప్రసాదాల పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేశారు. సీతారామచంద్ర స్వామివారికి పుష్కర సామ్రాజ్య పట్టాభిషేకం అనగా నేడు వైభవంగా నిర్వహించనున్నారు. సామూహిక పారాయణం, హోమాలతో పట్టాభిషేకం క్రతువు నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో సీఎం రేవంత్ రెడ్డి అధికారికంగా హాజరు కాలేదు. మామూలుగానేతై ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించాల్సి ఉంటుంది. ఈసారి వేడుకలకు హాజరై పట్టువస్త్రాలు సమర్పిస్తానని రేవంత్ రెడ్డి గతంలో వెల్లడించారు. అయితే కోడ్ అమల్లోకి రావటంతో సీఎం, దేవాదాయశాఖ మంత్రికి బదులుగా సీఎస్ శాంతి కుమారి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు.కల్యాణ వేడుకలో వేలాది మంది భక్తులు వీక్షించి పరవశించి పోయారు. కల్యాణం జరిగిన మిథిలా మైదానంతో ఆలయ పరిసరాలన్నీ రామనామస్మరణతో మార్మోగాయి. కల్యాణ వేడుక సందర్భంగా మిథిలా స్టేడియాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం పట్టాభిషేక కార్యక్రమం జరుగనున్నది. కల్యాణోత్సవంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహా, హైకోర్ట్ జడ్జి భీమపాక నగేష్రా రామయ్య కల్యాణాన్ని వీక్షించారు.

# మాదిగల కోసం ఒక్క రోజు దీక్ష

**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజికవర్గానికి టిక్కెట్ కేటాయించకపోవడంపై సీనియర్ నేత మోత్కుపల్లి నర్సింహులు ఆవేదన వ్యక్తం చేశారు. టికెట్ దక్కలేదని నాకు బాధ లేదు నా జాతికి అవమానం జరుగుతుందన్నారు. పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వడం కాదు ఎలాంటి న్యాయం జరుగుతుందో కనిపిస్తుందన్నారు. ఇది దళిత జాతికి అవమానమని.. సరి చేసుకోక పోతే మూల్యం తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే ఉన్న మోత్కుపల్లి నర్సింహుపు.. తాను కాంగ్రెస్ లోనే ఉంటా పార్టీ మారే ఉదేశం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ లో మాదిగలకు అన్యాయం జరుగుతుంది.. మా జాతి హక్కు మాకు ఇవ్వటం లేదన్నారు. పార్టీలో అంటరాని వారీగా మమల్ని చూస్తున్నారని.. బీజేపీ, బిఆరెస్ రెండేసి టికెట్స్ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఇచ్చిందని ప్రశ్నించారు. అటెండర్ పోస్టులు ఇచ్చి గొప్పగా చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. మందకృష్ణ మాదిగ మాట్లాడిన దాంట్లో తప్పు ఎం లేదన్నారు. మా పార్టీ కి నష్టం జరగాలని నేను మాట్లాడటం లేదని.. గతం లో ఎంతో మంది ముఖ్యమంత్రులను చూసా .. ఎప్పుడు మాదిగలకు అన్యాయం జరగలేదన్నారు. కేసీఆర్ ని గద్దె దించిందే మాదిగలని.. 17నియోజకవర్గాల్లో పార్టీకి నష్టం జరుగుతుందన్నారు. కడియం శ్రీహరి ఏ కులామో ఆయనకె తెలీదని.. అయన ఓడిపోవడం పక్కా అని జోస్యం చెప్పారు. ఒక్కో కుటుంబలో ఇద్దరిదరికి టికెట్ ఇచ్చారు మాదిగ వాళ్లు ఎం పాపం చేశారని మోత్కుపల్లి ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కావాలని కోరుకున్న వ్యక్తి ని తానని.. తన మాటకు రెస్పెక్ట్ లేదు .. ఇంతవరకు సీఎం అపాయింట్మెంట్ లేదన్నారు. జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి దే బాధ్యతని స్పష్టం చేశారు. జితేందర్ రెడ్డి ఇంటికి పోయి రాత్రికి రాత్రికి పార్టీలో జాయినింగ్ వెంటనే పదవి ఇచ్చారని.. తా ము మాదిగ వలమనే కదా చిన్న చూపు అని ప్రశ్నించారు. మాదిగ వారు పార్లమెంట్ కి పోవొద్దా.. మేము మాట్లాడొద్దా అని మోత్కుపల్లి ప్రశ్నించారు. రాహుల్, సోనియా గాంధీ చెప్పేది ఒకటి ఇక్కడ జరిగేది ఒకటన్నారు. సర్వేలు అన్ని బోగస్, ముఖ్యమంత్రి ఎవరికీ అనుకుంటే వారికీ టికెట్ వొస్తుందన్నారు. ఇప్పటికైనా తేరుకొకపోతే..పార్టీకి నష్టం కలుగుతుందన్నారు. రేపు ఇదే అంశం పై ఒక్క రోజు దిక్ష చేస్తున్నానని మోత్కుపల్లి ప్రకటించారు. మాదిగ సామాజికవర్గం అయిన కడియం శ్రీహరి కుమార్తెకు వరంగల్ టిక్కెట్ ఇచ్చారు. అయితే ఆయన ఉపకులానికి చెందిన వారు. అదే సమయంలో ఆయన బీఆర్ఎస్ నుంచి వచ్చి చేరగానే టిక్కెట్ కేటాయించడంతో కాంగ్రెస్ నేతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

# సలహాదారులకు ఎన్నికల కోడ్...

**ఏప్రిల్ :** కార్యనిర్వాహక ఉత్తర్వులతో నియమితులై క్యాబినెట్ మంత్రి హోదాలో ఉంటూ రాష్ట్ర ప్రభుత్వ ఏకీకృత నిధి నుండి జీత భత్యాలు పొందుతున్న దాదాపు 40 మంది ప్రభుత్వ సలహాదారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని స్పష్టం చేస్తూ భారత ఎన్నికల సంఘం మంగళవారం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ సలహాదారుల ప్రవర్తనకు సంబంధించి ఎన్నికల కమిషన్ కు అనేక ఫిర్యాదులు అందాయి.

నిర్దేశిత పనికి బదులుగా, వారు రాజకీయ ప్రచారం/రంగంలోకి ప్రవేశిస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలను విమర్శిస్తూ విలేకరుల సమావేశాలను కూడా నిర్వహిస్తున్నారని కమిషన్ గుర్తించింది. వివరణాత్మక సమీక్ష తదుపరి ప్రభుత్వ మంత్రికి వర్తించే విధంగా ఈ సలహాదారులకు కూడా ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుంది. కమిషన్ ఈ ఆదేశాలను ఏమాత్రం ఉల్లంఘిచినా తీవ్రంగా పరిగణిస్తూ సంబంధిత చట్టాలకు లోబడి కఠినమైన చర్యలను తీసుకోవడం కూడా జరుగుతుంది" అని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ఇప్పటిదాకా ఎన్నికల వేళ ప్రభుత్వ సలహాదారులకు ఎన్నికల కోడ్ వర్తిస్తుందా లేదా అనే దానిపై సందేహం ఉండేది. ఎందుకంటే ఏపీలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తరచూ విపక్షాలపై రాజకీయపరమైన విమర్శలు చేయడం.. చర్చనీయాంశం అయింది. తరచూ ప్రెస్ మీట్లు పెట్టి టీడీపీ, బీజేపీని విమర్శిస్తున్నారు. చివరికి ప్రధాని మోదీ సభపైన కూడా కామెంట్లు చేశారు. కానీ ఆయనకు ఏ రూల్స్ వర్తించవా అంటూ విపక్షాలు కూడా ప్రశ్నించాయి. సలహాదారులు ప్రభుత్వ జీతం అంటే ప్రజా ధనాన్ని జీతంగా తీసుకుంటున్నారు కాబట్టి.. వారికి కోడ్ వర్తిస్తుందని విపక్షాలు వాదించాయి. దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు కూడా చేశాయి. తాజాగా ఈ అంశంపై ఈసీ స్పందించింది. తాజాగా ఈ సలహాదారులకు కూడా ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని స్పష్టం చేసింది

# 20 వేల కోట్ల ఆదాయం...

**హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే 2023-24 ఆర్థిక సంవత్సరంలో స్థూల మూలాధార ఆదాయంలో రూ. 20,339.36 కోట్ల ఆదాయాన్ని నమోదుచేసింది. ఇది జోన్ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు ఇదే తొలిసారిగా చెబుతున్నారు రైల్వే అధికారులు. 2022-23లో సాధించిన రూ. 18,976 కోట్ల కంటే 7 శాతం అధికంగా లెక్కలు చెబుతున్నాయి.

ఈ ఆదాయం పెరుగుదలకు ముఖ్యమైన అంశాలను పరిశీలిస్తే.. ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి చేపట్టిన ముఖ్యమైన చర్యలు కీలకంగా ఉన్నాయి. అందులో సరి కొత్త రైళ్లను ప్రవేశపెట్టడం, ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తేవడం, డిమాండ్ ఉన్న రైళ్లలో అదనపు కోచ్‌ల జోడించడం, రద్దీ ఉన్న ప్రాంతాలకు రైళ్లను పెంచడం వంటి చర్యలను తీసుకుంది రైల్వే శాఖ. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అధిక ప్రయాణీకుల అవసరాలను తీర్చడానికి 117 రైళ్లలో తాత్కాలిక ప్రాతిపదికన 6,921 అదనపు కోచ్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రయాణీకుల రవాణా ద్వారా రూ. 5,731.8 కోట్ల అత్యుత్తమ ఆదాయాన్ని సాధించడంలో దోహద పడినట్లు తెలిపారు.

అదే సమయంలో, ప్రయాణీకుల రవాణ విషయానికొస్తే, 2022-23సంవత్సరంలోని 255.59 మిలియన్లతో పోలిస్తే 2023-24 సంవత్సరంలో 262.62 మిలియన్ల మంది ప్రయాణీకులు దక్షిణ మధ్య రైల్వే ద్వారా ప్రయాణించినట్లు తెలుస్తోంది.2023-24 ఆర్థిక సంవత్సరంలో, దక్షిణ మధ్య రైల్వే మునుపెన్నడూ లేనివిధముగా రూ.13,620 కోట్ల సాధించింది. ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే 4.4% పెరుగుదలను నమోదుచేసింది. సరుకు రవాణా సేవల మెరుగుదలను పెంపొందించడం కోసం 6 కొత్త గతి శక్తి కార్గో టెర్మినల్స్ ఏర్పాటు చేశారు.సరుకు రవాణా వినియోగదారుల కోసం లోడింగ్, అన్‌లోడ్ ప్రక్రియ కోసం అనేక ముఖ్యమైన వస్తువులను భద్రపరచడానికి షెడ్‌లను గణనీయంగా పెంచారు. అందులో మౌళిక సదుపాయాలు, అవసరమైన మెరుగులు దిద్దడం వల్ల రైల్వేల ద్వారా రవాణా చేసేందుకు వినియోగదార్లు మొగ్గుచూపారు. అందుకే దక్షిణ మధ్య రైల్వేకు మునుపెన్నడూలేనివిధంగా 141.12 మిలియన్ టన్నులు అత్యుత్తమ సరుకు రవాణా లోడింగ్ చేయడానికి దారితీసింది.ఇక టిక్కెట్ చెకింగ్ వలన వచ్చిన రాబడి కూడా కీలకమైంది. జోన్ 2023-24 సంవత్సరంలో రూ. 512 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది. ఇది 2022-23 సంవత్సరంలో నమోదైన రూ. 414.87 కోట్ల ఆదాయం కంటే ఎక్కువ.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఈ అద్భుతమైన మైలురాయిని సాధించడంలో కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ప్రశంసించారు. రైలు ప్రయాణీకుల ప్రయోజనాల కోసం మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రయత్నిస్తామన్నారు.



# ప్రభాస్ మూవీలో నిధి అగర్వాల్

'రాజాసాబ్' కోసం మళ్లీ రంగంలోకి దిగుతున్నారు కథానాయకుడు ప్రభాస్. మారుతి దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తోంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా ఇటీవల హైదరాబాద్‌లో కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించుకోగా.. తాజాగా నిధి అగర్వాల్ సెట్లోకి అడుగు పెట్టింది. ఈ వారంలోనే ప్రభాస్ కూడా సెట్లోకి రానున్నారని సమాచారం. ఈ షెడ్యూల్‌లో భాగంగా వీళ్లిద్దరిపై కీలక సన్నివేశాలతో పాటు ఓ పాటను చిత్రీకరించనున్నట్లు తెలిసింది. హారర్ కామెడీ కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో విజువల్ ఎఫెక్ట్స్‌కు ఎంతో ప్రాధాన్యముందట. దీన్ని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# కృతిసనన్ అందాల ఆరబోత

కృతిసనన్ ప్రస్తుతం బాలీవుడ్‌ను ఏలుతున్న కథానాయిక. ఇటీవల ఆదిపురుష్ సినిమాలో ప్రభాస్‌తో కలిసి సీతగా నటించింది. వన్ నేనొక్కడినే సినిమాలో మహేశ్‌బాబు సరసన కథనాయికగా చేసి వెలుగులోకి వచ్చిన ఈ భామ ఆ తర్వాత బాలీవుడ్‌లో చేతినిండా చిత్రాలతో దూసుకుపోతుంది. ఇప్పటివరకు పాతికపైనే సినిమాలు చేసిందంటే అమ్మడి స్పీడు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పైగా ఈ చిత్రాలలో మ్యాగ్జిమం అన్ని బడా హీరోల సినిమాలు కావడం విశేషం. లేడీ ఓరియంటెడ్ అయినా గ్లామర్ సినిమాలైనా ఫస్ట్ ఛాయిస్ కృతిసనన్‌గా మారింది. తాజాగా క్రూ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని దక్కించుకున్న ఈ సుందరి కాస్త విరామం దొరకడంతో మ్యాగ్జిన్‌లకు ఫొటోషూట్లు చేస్తూ బిజీగా ఉంటోంది. ఈక్రమంలో ఎల్లే అనే మ్యాగ్జిన్ కోసం చేసిన ఫొటోషూట్ బాగా వైరల్ అవుతోంది. కృతిసనన్ వంటిపై భాగంలో బ్లూ జీన్స్ షర్ట్ ధరించి బటన్స్ వదిలేసి దిగిన ఈ ఫొటోలు సోషల మీడియాలోపెద్ద దుమారమే రేపుతున్నాయి.




# టుక్ టుక్ టైటిల్ పోస్టర్ విడుదల





టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు చిత్రవాహిని ప్రొడక్షన్స్, ఆర్‌వైజీ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్న తాజా చిత్రం టుక్ టుక్ ఈ సినిమాకు సి.సుప్రీత్ కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధు, సాన్వీ మేఘన, నిహాల్ కోధాటి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. శ్రీ రామనవమి సందర్భంగా చిత్రయూనిట్ మూవీ నుంచి టైటిల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ పోస్టర్ చూస్తే.. విచిత్రమైన ఆటో ఈ పోస్టర్‌లో చాలా ఆకర్షణీయంగా ఉంది. చూడడానికి ఏదో ఫాంటసీ చిత్రాన్ని తలపించేలా పోస్టర్ కనిపిస్తుంది. పోస్టర్‌ను హీరో హీరోయిన్ లేకుండా ఆటో మాత్రమే డిజైన్ చేయడంతో దీని వెనుక ఉన్న కథాంశం ఏంటి అనేది కూడా ప్రేక్షకులు చర్చించుకుంటున్నారు. మరోవైపు విలేజ్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రయూనిట్ వెల్లడించింది. ఇక ఈ సినిమాకు సంతు ఓంకార్ సంగీతం, హార్దిక్ శ్రీకుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

# జై హనుమాన్ ఫస్ట్‌లుక్ విడుదల




టాలివుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'హనుమాన్'. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి వరల్డ్‌వైడ్‌గా రూ.250 కోట్లుకు పైగా వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను ఇచ్చాడు ప్రశాంత్ వర్మ. శ్రీ రామ నవమి సందర్భంగా 'హనుమాన్' సీక్వెల్ 'జై హనుమాన్' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో రాముడి చేతిలో హనుమంతుడు చేయి వేసినట్లు పోస్టర్ కనిపిస్తుంది. ఈ పోస్టర్‌పై ఈ పవిత్రమైన రామనవమి సందర్భంగా ఆ శ్రీరాముని ఆశీస్సులతో ఇదే నా ప్రమాణం.. జై హనుమాన్ తో ప్రపంచ ప్రేక్షకులకి ఒక మునుపెన్నడూ లేని అనుభూతిని అందిస్తానని లైఫ్ టైం లో సెలెబ్రేట్ చేసుకునే సినిమాగా తీర్చిదిద్దుతానని అంటూ ప్రశాంత్ రాసుకోచ్చాడు. ఇక ఈ చిత్రం 'రాముడికి హనుమంతుడు ఇచ్చిన మాట ఏమిటి?' అన్న స్టోరీతో రానుంది. ఇక ఈ పోస్టర్ చూసిన ఆడియన్స్ థ్రిల్‌గా ఫీలవుతున్నారు. ఈ సినిమాను 2025 విడుదల చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# ధర్మకోసం యుద్ధం..త్వరలో




## హరిహర వీరమల్లుపై తాజా ప్రకటన

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ కాంబినేషన్‌లో ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఏ. దయాకర్‌రావు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి ఇటీవల ఎటువంటి వార్తలు వైరల్ అయ్యాయో తెలియంది కాదు. అయితే వెంటనే మేకర్స్ ఆ వార్తలపై క్లారిటీ ఇచ్చారు. 'హరిహర వీరమల్లు' చిత్రీకరణ ఆగిపోయిందంటూ వచ్చిన వార్తలకు వెంటనే బ్రేక్ వేయడమే కాకుండా.. విడుదల ఎప్పుడనేది కూడా మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ లోపు టీజర్ కూడా విడుదల చేస్తామని మేకర్స్ ఇచ్చిన అప్డేట్‌తో.. 'హరిహర వీరమల్లు'పై వస్తున్న వార్తలకి ఫుల్‌స్టాప్ పడింది. ఇక శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకుని తాజాగా మేకర్స్ మరో అప్డేట్ వదిలారు.మీా ముందుకు... 'ధర్మం కోసం యుద్ధం' త్వరలో! అని తెలుపుతూ.. టీజర్ అతి త్వరలో విడుదల చేయనున్నామని మెగా సూర్య ప్రొడక్షన్స్ సంస్థ అధికారికంగా ట్విట్టర్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతూ.. సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ ట్వీట్‌కు మెగా ఫ్యాన్స్ కూడా 'వెయిటింగ్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే.. 'త్వరలో..' అని ఎప్పుడి నుంచో చెబుతున్నారు. ఒక డేట్ అనేది చెప్పొచ్చుగా అంటూ ఫ్యాన్స్ చేస్తున్న కామెంట్స్ కూడా వైరల్ అవుతున్నాయి. ఏదయితేనేం.. 'హరిహర వీరమల్లు' సినిమా ఆగిపోయిందని అసత్య ప్రచారాలు చేసే వారికి ఛాన్స్ ఇవ్వకుండా.. మేకర్స్ మంచి ప్రయత్నమే చేస్తున్నారని చెప్పొచ్చు. అలాగే 'శ్రీరామనవమి' ఫెస్టివల్ స్పెషల్‌గా విడుదల చేసిన 'ధర్మం కోసం యుద్ధం' కోట్ కూడా.. సినిమా ఏ విధంగా ఉండబోతుందనేది క్లారిటీ ఇస్తుందని, పవన్ కళ్యాణ్ కెరీర్‌లోనే ఈ చిత్రం ఓ మైలురాయిగా నిలవడం పక్కా అనేలా ఫ్యాన్స్ భావిస్తున్నారు. ఇందులో పవన్ కళ్యాణ్‌కు జోడీగా నిధి అగర్వాల్ నటిస్తున్నారు.

# మెట్రో రైలు ప్రయాణం నరకమా..?

## మూడు భోగిలతో ప్రయాణికులకు ముప్పు తిప్పలు



- మెట్రో రైలు బోగీలను పెంచాలి డిమాండ్
- మూడు భోగి ల నుంచి ఆరు భోగి లకు పెంచాలని విన్నపం
- బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందా.?




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలోని హైదరాబాదు నందు నిర్మించిన మెట్రో రైల్ ఎంతో ఆధునీకమైనదని ప్రజల అవస్థలు తీరుతాయని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నానా హంగామా అర్భాటం చేసింది. కానీ మెట్రో రైలు వచ్చిన తర్వాత పెద్దగా ప్రయాణికుల కష్టాలు తీరడం లేదు మెట్రోను నమ్ముకున్న వాళ్లకు మరిన్ని కష్టాలు ఎదురవుతున్నాయి. ఎందుకంటే ప్రయాణికుల సంఖ్య తీవ్రంగా పెరిగింది భోగిల సంఖ్య మాత్రం పెరగలేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాదులో మెట్రో రైలు ప్రారంభించాక ప్రజలకు సమయము, రోడ్లపై రద్దీ తగ్గిందని మెట్రో ప్రారంభోత్సవం నుండి మూడు భోగిలతోనే మెట్రో రైలు ప్రారంభించారని, ఇప్పుడు ఆ మూడు భోగిలవల్ల ప్రయాణికులు ముప్పు తిప్పలు పడుతున్నారని చాలా ఇబ్బంది కలుగుతుందని, రోజురోజుకు మెట్రోలో ప్రయాణికులు ఎక్కువ ప్రయాణించడం వల్ల భోగీలు సరిపోవడం లేదని ఒకరి పైన ఒకరు పడడం కలుగుతుందని ఎక్కువమంది బోగీలలో ప్రయాణించడం వల్ల ఊపిరి కూడా ఆడడం లేదని మూడు బోగీలు ఏమాత్రం సరిపోవటం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మరో మూడు భోగిలను పెంచాలని దానితో ప్రయాణికులకు నరకయాతన తప్పుతుందని కోరుతున్నారు.

కోట్లు ఖర్చుపెట్టి ఏర్పాటు చేసిన మెట్రో వల్ల ప్రజలకు ఆశించిన స్థాయిలో సేవలు అందడం లేదని ఉదయం సాయంత్రం వేళలో మెట్రోలో ప్రయాణించాలంటే ప్రత్యక్ష నరకం చూస్తున్నామని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మూడు భోగిలను అదనంగా కలిపి ప్రజల అవసరాలను తీర్చాలని, గ్రేటర్ ప్రజలు కోరుతున్నారు. దీనిపై వెంటనే రేవంత్ ప్రభుత్వం స్పందించి ప్రజల అవసరాలు ప్రయాణికుల కష్టాలు తీర్చాలని కోరుకుందాం.

# పండ్లు అంతా విషతుల్యమే

- రసాయనాలతో మాగబెడుతున్న పండ్లు
- పైన ధగధగ లోన విషపూరితం
- 50కోట్లకు పైనే వ్యాపారం
- ప్రజారోగ్యంపై అధికారులకు పట్టింపేది
- రసాయణాలతో మగబెట్టిన పండ్లు ఆరోగ్యానికి చాలా హానికరం
- హైకోర్టు ఆదేశాలు బేఖాతర్
- పండ్ల గోధాములపై అధికారుల పర్యవేక్షణ కరువు
- మామూళ్లతో పర్యవేక్షణ మరిచారు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) వేసవి తాపం నుంచి చక్కని ఉపశమనానికి పొందడానికి పండ్లు తింటారు. వేసవి సీజనల్ పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని సామాన్యుల నుండి వైద్యుల వరకు చెప్పే మాట. కానీ మంచి ఆరోగ్యానికి అన్ని పండ్లు మంచిది కాదనే విషయాన్ని మరిచి పోతున్నారు.సహజంగా పండే పండ్లు ఆరోగ్యానికి హాని కలిగించవు. కానీ ప్రమాదకర రసాయనాలతో మాగేసినపండ్లుఆరోగ్యానికి చాలా చేటు తెస్తాయి. కొత్త కొత్త రోగాలను సృష్టిస్తాయి.

### 50 కోట్లపైనే వ్యాపారం..

వేసవి వచ్చిందంటే పండ్ల వ్యాపారం జోరందుకుంటోంది. పండ్లు ప్రజల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయి అయితే వ్యాపారుల కక్కుర్తి వ్యవహారంతో మార్కెట్ లో స్వచ్ఛమైన పండ్లు మాత్రం అందుబాటులో లేకుండా పోతున్నాయి. వేసవిలో పండ్ల రసాలు తాగడం సహజం. కాయలు పక్వానికి రాకముందే తెంపి కాల్షియం, కార్బొరేట్ వంటి రసాయనాలతో మాగబెడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు వ్యాపారులు. మామిడి, అరటి, ద్రాక్ష, బొప్పాయి, సపోటా తదితర పండ్లపై ఎక్కువగా ఈ ప్రయోగాలే కొనసాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ రేఖ పోవడంతో పండ్ల వ్యాపారులు రెచ్చిపోయి మరి రసాయనాలతో పండ్లను మగ్గ పెడుతున్నారు.

### కోతకు రాకముందే..

ఎక్కువగా ఈ సీజన్లో లభించేది మామిడి. మామడి పంటను డబ్బు కక్కుర్థితో కొంతమంది వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి కృత్రిమం పద్దతుల ద్వార మాగేసి వినియోగదారులకు ఎక్కువ ధరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. కాయలు పూర్తిగా దిగుబడి దశకు రాక ముందే రసాయనాలతో మగ్గించి మార్కెట్‌లోకి తీసుకువస్తున్నారు. తర్భూజ, ఖర్భూజ, దోసకాయ తదితర పండ్లు త్వరగా పెరిగేందుకు ఇంజక్షన్ల ద్వారా రసాయనాలను ఇస్తున్నారు. ఇక గ్యాస్ వెల్డింగ్‌కు వినియోగించే కాల్షియం కార్బొరైట్‌ను పోట్లాలుగా ప్యాక్ చేసి కుప్పగా పోసిన కాయల్లో నాలుగు వైపులా ఉంచుతారు. 50కిలోల కాయలకు 30 వరకు పొట్లాలను ఉపయోగిస్తారు. ఈ కార్బోరైట్ గుళికలు పొడర్‌గా మారి వేడిని పుట్టిస్తాయి.ఇలా కాయలు తొందరగా పక్వానికి వచ్చి పచ్చగా మెరుస్తాయి. అలాగే ఖర్భూ జ, దోసకాయలు ఎదగడానికి వివిధ రకాల ఇంజక్షన్లు ఇస్తున్నారు.దీంతోవిత్తనంనాటిన రెండు మూడు నెలల్లో దిగుబడి రావాల్సినకాయలునెలపదిహేనురోజుల్లోనేఎదిగికోతకు వస్తున్నాయి.

### ఆరోగ్యానికి చాలా హానికరం..

రసాయనాలతో పండించిన పండ్లను తినడం ద్వారా నరాలు బలహీనపడటంతో పాటు తలనొప్పి, మగతగా ఉండడం, ఫిట్స్ రావడం, మతిమరుపు రావడం వంటి అనేక రకాల సమస్యలు తలెత్తుతాయని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. అలాగే కాలేయం, మూత్రపిండాలు, జీర్ణాశయంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందంటున్నారు. ఇలా రసాయనాలతో పండించిన పండ్ల వ్యాపారం హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాలో ఏటా రూ.50కోట్ల పైనే జరుగుతోంది.

### భానుడి ప్రతాపం..

జిల్లాలలో ఏటా వివిధ రకాల కాయలు, పండ్లు పూర్తి స్థాయిలో దిగుబడి రాకముందే ఎదిగే దశలోనే తెంపి రసాయనాలతో మార్కెట్ తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. ఏటా మార్చి నెలలోనే ఇది మొదలవుతోంది. జిల్లాలో భానుడు అగ్నిగుండంగా మండిపోతున్నాడు. కొద్ది రోజులుగా వేసవి తీవ్రత పెరగడంతో ప్రజలు ఇప్పటినుంచే భయపడిపోతున్నారు. ఈ వేడి నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలు చల్లచల్లని పానీయాలతో పాటు తాజా పండ్లు తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.వేసవి సీజన్ లో దొరికే అన్ని రకాల ఫలాలు ప్రస్తుతం మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. కర్బుజా, ద్రాక్ష, సంత్రాలు బొప్పాయి, దోసకాయ, మామిడి పండ్ల రసాలు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ప్రధాన కూడళ్లలో తోపుడు బండ్లపై అమ్మకాలు జరుపుతుంటారు. నగరాలు, పట్టణ కేంద్రాల్లో ఈ అమ్మకాలు జోరుగా సాగుతాయి.

### హైకోర్టు నిబంధనలు గాలికి

పండ్లను సహజంగానే మగ్గబెట్టి విక్రయించాలని, అలా కాకుండా వివిధ రకాల రసాయనాలు, కార్బొరైట్‌ను వినియోగించి పండ్లను మాగబెడితే వారిపై చట్ట ప్రకారం కటిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు 2016లో రెండు తెలుగు రాష్ట్రాలను ఆదేశించినను వ్యాపారులు మాత్రం మారడం లేదు. అధికారుల దాడులు కూడా అంతంత మాత్రమే అధికారులు సీరియస్గా తీసుకోకపోవడంతో వ్యాపారులు రసయనాలతో మగ్గేస్తున్నారు. ప్రస్తుత వేసవి సీజన్ లో పండ్లను ఇలాగే మాగేస్తు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నా అధికారులు కఠినంగా వ్యవహరించక పోవడంపై విమర్శలు వస్తున్నాయి. ప్రాణ నష్టం జరగకముందే పట్టించుకుని పండ్ల గోదాములు, దుకాణాలపై ఆకస్మిక దాడులతో పర్యవేక్షించాలని ప్రజలు కోరుతున్నారు.



## కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్

# రేవంత్ రెడ్డి

- కేరళ సహా పలు రాష్ట్రాల్లో ప్రచారం
- 50 బహిరంగ సభలు, 15 రోడ్ షోలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని సాధించి పెట్టిన రేవంత్ రెడ్డి దేశవ్యాప్తంగా ప్రముఖ నేత అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయనతో ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేయించుకునేందుకు షెడ్యూల్ ఖరారు చేస్తోంది. తాజాగా రెండు రోజుల పాటు కేరళలో ప్రచారం కోసం వెళ్లారు. అక్కడి లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. మళ్లీ నేడు రాత్రి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు. ఈ నెల 19వ తేదీన మహబూబ్ నగర్, మహబూబాద్ లో జరిగే బహిరంగ సభల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారు.

### జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నేత రేవంత్ రెడ్డి

తెలంగాణలో నాలుగో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 18వ తేదీ నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. తెలంగాణలో ప్రచారంతో పాటు తమిళనాడుతో పాటు మొదటి మూడుదశల్లో ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లోనూ ప్రచారం చేయనున్నారు. తెలంగాణలో ఎన్నికలు ముగిసిన తర్వాత ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేయనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నతర్వాత రేవంత్ రెడ్డికి పొరుగు రాష్ట్రాల్లోనూ భారీగా ఇమేజ్ పెరిగిపోయింది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టక ముందే రేవంత్ కు తెలుగువారిలో మంచి ఆదరణ ఉన్నందున.. కర్ణాటకలో ప్రాచరం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ రేవంత్ ప్రచారం చేయనున్నారు.

### ఏపీలోనూ రేవంత్ రెడ్డి విస్తృత ప్రచారం ఉండే అవకాశం

ఇక ఏపీలో రేవంత్ రెడ్డి తెర వెనుక అయినా కీలకంగా వ్యవహరించి షర్మిలకు మద్దతుగా నిలవాల్సి ఉంది. ఇప్పటికే వైజాగ్ లో నిర్వహించిన బహిరంగసభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కర్ణాటకలో తొలి విడత ఎన్నికల పోలింగ్ ముగియగానే.. అక్కడి నేతలతో కలిసి ఏపీకి సీఎం రేవంత్ వస్తారని అంటున్నారు. నాలుగైదు సభలకు ఆయన హాజరుకావచ్చున్నది పార్టీ వర్గాలు చెబుతున్న మాట. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం చేయబోతున్నారు.

### హైకమాండ్ వద్ద పలుకుబడి పెంచుకున్న రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో ప్రముఖ నేతగా మారారు. ఉత్తరాది రాష్ట్రాల్లోనూ తెలుగువారు ఎక్కువగా ఉన్న చోట రేవంత్ రెడ్డితో ప్రచారం చేయించుకునే అవకాశం ఉంది. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో రేవంత్ స్థాయి అంతకంతకూ పెరుగుతున్న పరిణామాన్ని సూచిస్తోంది. ఇప్పటికే రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితునిగా పేరు పడిన రేవంత్ రెడ్డి.. లోక్ సభ ఎన్నికల్లో పార్టీకి పదికిపైగా సీట్లు సాధించి పెడితే.. ఆయన పలుకుబడి హైకమాండ్ వద్ద మరింత గా పెరుగుతుంది.

# ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్

- వారు అధికారంలో ఉంటే ఫోన్ బిల్లుల 5వేలు ఉండేది
- అగర్తల ప్రచారంలో ప్రధాని మోడీ



**అగర్తల (ప్రశ్న న్యూస్):** లోక్‌సభ తొలి దశ ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్న వేళ కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. త్రిపురలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు'ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ లూట్ ఈస్ట్ పాలసీ అమలు చేసింది. మేం వచ్చి దానిని యాక్ట్ ఈస్ట్ పాలసీగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే త్రిపురలో సెల్‌ఫోన్ బిల్లు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల దాకా వచ్చేది. గతంలో ఇక్కడ మొబైల్ టవర్లు పనిచేసేవి కావు. ప్రస్తుతం మేమిక్కడ 5జీ కనెక్టివిటీ కోసం పనులు చేపట్టాం అని వివరించారు. మా ప్రభుత్వ చర్యల వల్ల ఇక్కడ మొబైల్ బిల్లు నెలకు రూ.500కు తగ్గింది. ఇదే కాంగ్రెస్ ఉంటే నెలకు రూ.5వేల రూపాయల బిల్లు వచ్చేది. ఈశాన్య రాష్ట్రాలను అవినీతికి హబ్‌గా కాంగ్రెస్ మార్చింది. త్రిపుర భవిష్యత్తును కమ్యూనిస్టులు పూర్తిగా పాడు చేశారు'అని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు. గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్ వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు. ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జీ చేసేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యునిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు. దేశంలో 3 కోట్ల నూతన గృహాలు నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. త్రిపురలో పేద ప్రజలకు అందులో భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588